# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 96 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 08 - ఏప్రిల్ - 2025


## తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు... హెలికాప్టర్ కూడా దిగకుండా ఆపే దమ్ము మాకుంది




- రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్త లింగమయ్య హత్య
- లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న జగన్
- చావును రాజకీయం చేసేందుకు వస్తున్నాడన్న పరిటాల సునీత

## భూ వివాదంపై భేటీ..

# డిప్యూటీ సీఎం భట్టి కీలక ఆదేశాలు

- రేవంత్ సర్కారుకు తలనొప్పిలా మారిన కంచ గచ్చిబౌలి
- భూ వివాదం కొలిక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.
- తెలంగాణ మంత్రుల కమిటీతో భేటీ .
- 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి




హైదరాబాద్ : కొన్ని రోజులుగా హాట్ టాపిక్ అయిన హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూ వివాదంపై తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో (యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్) ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మిగతా..2లో

## యువతకు ఉద్యోగాలు ఇవ్వండి: రాహుల్ గాంధీ




- ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ
- బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత
- తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్ గాంధీ

బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ,

# అప్పుడు చెప్పా.. ఇప్పుడు సాకారం

- గిరిజనుల కష్టంలో అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని ఉపముఖ్యమంత్రి పవన్ వెల్లడించారు.
- దేశం మొత్తం పర్యాటకులను ఆకర్షించే అరకు పర్యాటక అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు,
- 15 ఏళ్ళ పాటు కూటమి పాలన ఈ రాష్ట్రంలో కొనసాగాలన్నారు.
- యువత గంజాయి సాగు చేయొద్దని... పర్యాటక ప్రాంతంలో అనేక అవకాశాలు చేజిక్కించుకోవాలని సూచించారు.




అల్లూరి జిల్లా, ఏప్రిల్ 7: జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజీబిజీగా గడిపారు. అరకులోయలో అడవి తల్లి బాట కార్యక్రమాన్ని ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో భాగంగా అల్లూరి జిల్లా డుంబ్రిగూడా మండలం పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామంలో జన్మన్ పథకం కింద మంజూరైన రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ..

## కనీసం అవైనా తమిళంలో చేయండి’

# లీడర్స్‌పై మోదీ కామెంట్స్!

- టెక్నాలజీ, ఆధ్యాత్మికత కలగలిసిన పుణ్యభూమి” అని మోదీ
- ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడు పర్యటన- గైర్హాజరైన స్టాలిన్?
- 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే
- ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందని వెల్లడించారు.




ఢిల్లీ: తమిళనాడుకు కేంద్రం నిధులు పెంచినప్పటికీ కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామని తెలిపారు. మిగతా..2లో

## ఎవరికీ ఏ కష్టం వచ్చినా నా తలుపులు

# ఎప్పుడూ తెరిచే ఉంటాయి




- మంగళగిరిలో 3వ రోజు పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేశ్
- ఒక్క రూపాయి అవినీతి లేకుండా రూ.1000 కోట్ల ఆస్తిని అందచేస్తున్నామని వెల్లడి
- మంగళగిరి ప్రజల కోసం తెచ్చిన శాశ్వత ఇళ్ల పట్టాల జీవో రాష్ట్రమంతటా అమలయ్యేందుకు ఉపయోగపడిందన్నారు.
- ఇచ్చిన పట్టా రెండు సంవత్సరాల తర్వాత అమ్ముకునే హక్కు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.

అమరావతి : ఎవ్వరికీ ఏ కష్టం వచ్చినా తన తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి నారా లోకేశ్?? స్పష్టం చేశారు. దేశంలో మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన ప్రతిమాట నిలబెట్టుకున్నాకే ప్రజల ముందుకు వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మంగళగిరిలో 3వ రోజు మన ఇల్లు - మన లోకేశ్ కార్యక్రమంలో భాగంగా పేదలకు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి లోకేశ్ స్వయంగా పంపిణీ చేశారు. తాడేపల్లి మండలం కొలనుకొండకు చెందిన 231 మందికి, పద్మశాలి బజార్?కి చెందిన 127 మంది పేదలకు పట్టాలను అందజేశారు. మధ్యాహ్నం నుంచి పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేశారు. ఇవాళ మొత్తం 624 మంది లబ్దిదారులకు శాశ్వత ఇంటి పట్టాలతో పాటు లోకేశ్?? సొంత ఖర్చులతో బట్టలు, పసుపు కుంకుమ పెట్టి అందచేశారు. ఒక్క రూపాయి అవినీతి లేకుండా వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని మంగళగిరి ప్రజలకు అందచేస్తున్నామని లోకేశ్ తెలిపారు. మంగళగిరి ప్రజల కోసం తెచ్చిన శాశ్వత ఇళ్ల పట్టాల జీవో రాష్ట్రమంతటా అమలయ్యేందుకు ఉపయోగపడిందన్నారు. మంగళగిరిలో ఏర్పాటు చేసే జెమ్స్ జ్యువెలరీ పార్క్ స్వర్ణకారుల దశ మారుస్తుందని వివరించారు. మిగతా..2లో

## త్వరలోనే ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు

# సీఎం చంద్రబాబు

### త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం.

- వైద్యం, ఆరోగ్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్
- చాలా వ్యాధుల నివారణకు నియంత్రిత ఆహారపు అలవాట్లు పాటించాల్సిందేనన్న సీఎం
- రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో హైపర్? టెన్షన్ కనిపిస్తోందని వెల్లడించారు.
- అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు చేపట్టాలని భావిస్తున్నాం.
- రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో హైపర్? టెన్షన్ కనిపిస్తోందని వెల్లడించారు.




అమరావతి : వైద్యం, ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధులపై ఆయన వివరించారు. అమరావతిలో గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలోనూ 100 నుంచి 300 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని ప్రణాళిక చేస్తున్నట్లు చెప్పారు. కుప్పంలో డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్?ను ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. చాలా ఆసుపత్రుల నుంచే వ్యాధులు ఇతర రోగులకు వ్యాపిస్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. దీనికి చెక్ పెట్టేలా ఓ వినూత్న కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. గుండె జబ్బులు, డయాబెటిస్, హైపర్ టెన్షన్, శ్వాసకోశ వ్యాధులు కొన్నిచోట్ల విస్తృతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో హైపర్? టెన్షన్ కనిపిస్తోందని వెల్లడించారు. ఆహారపు అలవాట్ల వల్ల డయాబెటిస్ కొన్ని జిల్లాల్లో ఎక్కువ ఉందని సీఎం వివరించారు. “చాలా వ్యాధుల నివారణ కోసం నియంత్రిత ఆహారపు అలవాట్లు పాటించాల్సిందే. నలుగురు సభ్యులు కలిగిన సాధారణ కుటుంబం రోజుకు 4 గ్రాముల ఉప్పు చొప్పున నెలకు 600 గ్రాములనే వాడాలి. వంటనూనె కూడా రోజుకు 15 గ్రాములు చొప్పున నెలకు 2 లీటర్ల మాత్రమే వినియోగించాలి. రోజుకు 25 గ్రాముల చొప్పున చక్కెర కూడా మిగతా..2లో

## తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడు... హెలికాప్టర్ కూడా దిగకుండా ఆపే దమ్ము మాకుంది: పరిటాల సునీత

మొదటి పేజి తరువాయి



ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ అధినేత జగన్ రేపు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రాప్తాడు టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి మాటలు విని జగన్ వస్తున్నాడని... ఆయన హెలికాప్టర్ దిగకుండా ఆపే దమ్ము, శక్తి తమకు ఉందని అన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను తోపుదుర్తి సోదరులు రాజకీయం చేస్తున్నారని సునీత మండిపడ్డారు. వైసీపీ కార్యకర్త లింగమయ్య మరణంపై బాధ పడిన తొలి వ్యక్తి తానేనని ఆమె చెప్పారు. లింగమయ్యను హత్య చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేయాలని అన్నారు. చనిపోయిన లింగమయ్య కుటుంబానికి సాయం చేసేందుకు తాను ముందుంటానని చెప్పారు. తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన మాటలు విని రాప్తాడు నియోజకవర్గంలో రాజకీయాలు చేయవద్దని జగన్ కు సునీత సూచించారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారని జగన్ పై మండిపడ్డారు. వాహనాలను ఆపేసి కేవలం మూడు వాహనాలకు మాత్రమే అనుమతిని ఇచ్చారని అన్నారు. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ ఇప్పుడు రాప్తాడుకు వస్తున్నాడని దుయ్యబట్టారు. బీసీలపై జగన్ కు అంత ప్రేమ ఉంటే... రాప్తాడు ఇంఛార్జీగా బీసీకి అవకాశం ఇవ్వాలని సవాల్ విసిరారు. జగన్ పర్యటన సందర్భంగా టీడీపీ నేతలు, కార్యకర్తలు సహనం కోల్పోవద్దని సునీత కోరారు.

## యువతకు ఉద్యోగాలు ఇవ్వండి: రాహుల్ గాంధీ

మొదటి పేజి తరువాయి

బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తోంది.

## భూ వివాదంపై భేటీ.. డిప్యూటీ సీఎం భట్టి కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి




మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. ఇలా ఉండగా, మీటింగ్ ముగిసిన వెంటనే తెలంగాణ సర్కారు కీలక ఆదేశాలు జారీ చేసింది. హెచ్సియు విద్యార్థులపై నమోదైన కేసులు ఉపసంహరణ చేయండిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు. దీనికి సంబంధించి పోలీసులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేయాలని న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. హెచ్సియు టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇలా ఉండగా, తమ డిమాండ్లు నెరవేర్చలేదన్న కారణంతో విద్యార్థుల భేటీకి దూరంగా ఉంది.

## వాహనం దిగి వాగులో నడిచి - గిరిజనుల కష్టాలు తెలుసుకున్న పవన్?కల్యాణ్?

### డుంబ్రిగూడ మండలం పెదపాడులో పవన్ కల్యాణ్ పర్యటన - స్థానిక ప్రజల నుంచి ఘనస్వాగతం



అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగూడ మండలం పెదపాడులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన కొనసాగుతోంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం 'అడవి తల్లి బాట' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిన పవన్?కు స్థానిక ప్రజల నుంచి ఘనస్వాగతం లభించింది. డిప్యూటీ సీఎం పవన్ రాకతో ప్రజలంతా చూసేందుకు భారీగా తరలివచ్చారు. అనంతరం గ్రామ గిరిజనులతో మమేకమైన పవన్ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర కిలోమీటర్ ఘాటి మార్గంలో రహదారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక గిరిజనులు అట్టహాసంగా అడుగడుగునా స్వాగతం పలికారు. గిరిజన ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఐసీడీఎస్ తల్లి పిల్లలతో మమేకమై కొన్ని ప్రశ్నలను అడిగారు. అనంతరం స్థానికంగా పీఎం జన్మన్ నిధుల కింద అత్యధికంగా డబ్బులు వెచ్చిస్తున్నామని చెప్పారు. పీటేజీ తెగ భాషలో మాట్లాడిన పవన్: సీఎం చంద్రబాబు నాయుడు సహకారంతో గిరిజన ప్రాంతంలో అభివృద్ధికి బాటలు వేస్తున్నామని పవన్ పేర్కొన్నారు. స్థానిక గిరిజన పీటేజీ తెగ భాషలో సమస్యలు విన్నారు. అంతే కాకుండా వారితో వారి భాషలో తెలుగులో రాయించుకుని తిరిగి వారి భాషలోనే అందరికీ అర్థమయ్యేలా వివరించడం విశేషం. గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని ఈ సందర్భంగా పవన్ తెలిపారు. వాహనం దిగి వాగులో నడిచి: పర్యటన ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణంలో వాగులో దిగి నడిచారు. కాన్వాయ్?లో ఉన్న పవన్ కిందకు దిగి గిరిజనులు పడే కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఆ పక్కనే చాపరాయి జలపాతం టూరిజంగా అభివృద్ధిపై ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలో ఇక్కడ బ్రిడ్జి నిర్మిస్తామన్నారు.

# అప్పుడు చెప్పా.. ఇప్పుడు సాకారం

మొదటి పేజి తరువాయి




మూడు నెలలు క్రితం చెప్పానని.. ఈరోజు కల సాకారమైందని అన్నారు. డోలీ మోత తప్పాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఇక్కడ పర్యాటకం అభివృద్ధి అవ్వాలని ఆకాంక్షించారు. వైసీపీ హయాంలో మొత్తం 90 కిలోమీటర్ల రోడ్లు వేస్తే.. కూటమి 8 నెలల్లో 1069 కిలోమీటర్ల రోడ్లు వేశామని.. ఇది కూటమి ప్రభుత్వానికి వైసీపీకి మధ్య ఉన్న తేడా అని చెప్పుకొచ్చారు. కూటమికి ఓట్లు వెయ్యక పోయినా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రం మొత్తం 3700 గ్రామాలు ఉంటే ఇంకా 1177 ఆవాసాలకు రోడ్లు వేయాలన్నారు. మొత్తం రూ.1005 కోట్లు కేటాయించారని తెలిపారు. డబ్బులను చాలా జాగ్రత్తగా ఖర్చు చేస్తున్నామని అన్నారు. పెదపాడులో 12 సమస్యలు దృష్టికి తెచ్చారని.. వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతంలో గంజాయి వ్యసనంకు లోను కాకూడదని మనవి చేశారు. యువత గంజాయి సాగు చేయొద్దని... పర్యాటక ప్రాంతంలో అనేక అవకాశాలు చేజిక్కించుకోవాలని సూచించారు. రోడ్లు అభివృద్ధి చేశాకా... అంబులెన్సు గిరిజన మారుమూల ప్రాంతాలకు వెళుతున్నాయన్నారు.

మెడికల్ రిపోర్ట్ ఎందుకలా ఇచ్చారు.. ప్రభావతిని ప్రశ్నిస్తున్న ఎస్పీ

గిరిజనుల కష్టంలో అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని వెల్లడించారు. దేశం మొత్తం పర్యాటకులను ఆకర్షించే అరకు పర్యాటక అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు , మంత్రి దుర్గేష్‌లతో మాట్లాడతానని అన్నారు. 15 ఏళ్ళ పాటు కూటమి పాలన ఈ రాష్ట్రంలో కొనసాగాలన్నారు. రాష్ట్రానికి మేలు చేసేలా చంద్రబాబు ఆలోచనలు చేస్తారని తెలిపారు. ప్రజల్లో తిరిగి తాము కష్టాలను తెలుసుకుంటున్నామని.. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి అవ్వాలని.. అదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాగా.. జన్మన్ పథకం కింద అల్లూరి ఏజెన్సీకి 167 రోడ్లు మంజూరయ్యాయి. పెదపాడు గ్రామంలో గడ్డపార పట్టి భూమి పూజ చేశారు పవన్ కళ్యాణ్. ఈ సందర్భంగా పెదపాడు గ్రామస్తులతో సుమారు రెండు గంటల పాటు పవన్ సమావేశమయ్యారు. ఆపై అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు కిట్లను పంపిణీ చేశారు. గ్రామంలోని చిన్నారులకు తనతో తెచ్చిన స్వీట్ బాక్సులను పంచిపెట్టారు ఉపముఖ్యమంత్రి. గ్రామస్తులతో ముఖాముఖిలో గ్రామస్తులు అడిగిన 12 సమస్యలను ఆరు నెలల్లోపు పరిష్కరించాలని కలెక్టర్ దినేష్ కుమార్‌కు డిప్యూటీ సీఎం సూచించారు. ఇదేకాక మీ గ్రామానికి మరింత సదుపాయాలను సమకూర్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. 'మీతో పాటు నడిచి మీ కష్టాన్ని చూశాను కనుకనే ఈ రహదారులను పోరాడి సాధించాను' అని అన్నారు. ఈ నియోజకవర్గంలో మాకు ఓటు వేయకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. తాను చర్చించుకుని ఈ రహదారులను మంజూరు చేయించామన్నారు. గ్రామానికి సుమారు ఒక కిలోమీటర్ దూరం నుంచి నడుచుకుంటూ గిరిజన మహిళలతో మాట్లాడుకుంటూ గ్రామానికి చేరుకున్న పవన్ కళ్యాణ్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఒరియా భాషలో గిరిజనులకు నమస్సుమాంజలు తెలిపారు. గ్రామస్తులు పండించిన మిల్లెట్లను పరిశీలించి వాటిని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ చైర్మన్ దొన్నుదొర, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్ పాల్గొన్నారు.

# త్వరలోనే ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు : సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



నెలకు 3 కేజీల వాడితే సరిపోతుంది. ఇది సమతుల్యమైన డైట్?గా గుర్తించి నియంత్రణ చేస్తే ఆరోగ్యంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. వివిధ దేశాల్లో విజయవంతమైన అధ్యయనాలు ఇవి." - చంద్రబాబు, ముఖ్యమంత్రి 'ఉప్పు, వంటనూనె, చక్కెర తగ్గిస్తే చాలా వరకూ అనారోగ్య సమస్యలు దరి చేరే అవకాశం ఉండదు. కనీసం ఒక్క అరగంట పాటు తేలిక పాటి వ్యాయామం చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ప్రాణాయామం చేయాలని కూడా పిలుపు ఇస్తున్నా. ప్రపంచం అంతా ఇప్పుడు ప్రాణాయామాన్ని ప్రాక్టీస్ చేస్తోంది. ఇటీవలే న్యూట్రిఫుల్ అనే యాప్ తయారు చేశాం. దానికి స్కోచ్ అవార్డు కూడా వచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?తో కూడిన యాప్ ఇది. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు డబ్బులు ఏమి ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఈ యాప్?ను ఇప్పటి వరకూ 4 లక్షల మంది డౌన్?లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారు' అని చంద్రబాబు వెల్లడించారు. "ఆహారం ఔషదం, వంటగదే ఔషధశాల అనే సూత్రాన్ని నేను బలంగా నమ్ముతాను. అప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. తద్వారా ప్రభుత్వాలు హెల్త్?పై చేసే వ్యయం తగ్గుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నది వాస్తవం. త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం. ప్రస్తుతం పైలట్?గా కుప్పంలో డిజిటల్ హెల్త్ నర్వ సెంటర్?ను ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లాలో చేయబోతున్నాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తాం. అదేవిధంగా త్వరలో పిల్లల హెల్త్ రికార్డులను కూడా డిజిటల్ లాకర్?లో పెడతాం." - చంద్రబాబు, ముఖ్యమంత్రి ఏపీలో అందరికీ ఆభా (ఆయుష్మాన్? భారత్? హెల్త్? అకౌంట్?) ఐడీ కార్డులు జారీ చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. రియల్ టైంలోనే ప్రజల ఆరోగ్యం పర్యవేక్షించాలని భావిస్తున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో మొబైల్ వ్యాన్ ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేస్తుందని తెలిపారు. మొత్తం 27 పరీక్షలు దీని ద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే కార్యాచరణ చేశామన్నారు. ఈ వ్యవస్థల రూపకల్పనకు టాటా సంస్థతో పాటు, బిల్?గేట్స్ ఫౌండేషన్, ఏపీ మెడ్?టెక్ పార్క్ సహకరిస్తాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 'ప్రతి నియోజకవర్గంలో 100 పడకలతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్?ను పీపీపీ విధానంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అవసరమైతే వయబిలిటి గ్యాప్ ఫండింగ్ కూడా ఇస్తాం. రాష్ట్రంలో ప్రభావితం చేస్తున్న 10 ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అధికారులను నియమిస్తాం. ఇప్పటికే క్యాన్సర్?కు డాక్టర్ నోరి దత్తాత్రేయుడును నియమించాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రపదేశ్? తమ ప్రభుత్వ లక్ష్యం. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్టు చేపట్టాలని భావిస్తున్నాం. కేంద్రం దేశ వ్యాప్తంగా 25 గ్లోబల్ మెడిసిటీలను పీపీపీ విధానంలో చేపట్టాలని నిర్ణయించింది. మొత్తం 100 ఎకరాల్లో దీనిని నిర్మిస్తాం' అని చంద్రబాబు అన్నారు. మరోవైపు ఏపీ ఆర్థిక అభివృద్ధి అంచనాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. వృద్ధి రేటు సాధనలో కృషి చేసిన పీయూష్ కుమార్ సహా ప్రణాళికా విభాగం అధికారులను సీఎం అభినందించారు. వారికి అరకు కాఫీ ఇచ్చి సత్కరించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో రూ.3,11,004 లక్షల తలసరి ఆదాయం పెరుగుతుందని అంచనా వేశారు. వ్యవసాయం 16.47 శాతం,పరిశ్రమలు 17.32, సేవల రంగం 16 శాతం మేర పెరుగనున్నట్లు చెప్పారు. మొత్తంగా రూ.18.35 లక్షల కోట్ల జీఎస్డీపీ నమోదవుతుందని సీఎం అంచనా వేశారు.

# కనీసం అవైనా తమిళంలో చేయండి' లీడర్స్‌పై మోదీ కామెంట్స్!

మొదటి పేజి తరువాయి

2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందని వెల్లడించారు. రామేశ్వరంలోని పాంబన్ బ్రిడ్జ్ ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, డీఎంకే ప్రభుత్వంపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని, అప్పుడే తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాని మోదీ సూచించారు. తమిళ భాష, సంస్కృతిని ప్రపంచ నలుమూలలా విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. కొందరు నేతలు సంతకాలను తమిళంలో చేయకపోవడం పట్ల ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కనీసం వాటినైనా తమిళంలో చేయాలని విజ్ఞప్తి చేశారు.

### ఇంజినీరింగ్ అద్భుతం

21వ శతాబ్దంలో నిర్మించిన ఇంజినీరింగ్ అద్భుతం పాంబన్ వంతెన అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెన ఆధునికీకరణ డిమాండ్ దశాబ్దాల నుంచి ఉందన్నారు. ప్రజలకు రవాణా పరంగానే కాకుండా ఉపాధి, ఆదాయవృద్ధికి కూడా ఇదెంతో ఉపయోగపడనుందని చెప్పారు. తమ ప్రభుత్వం దేశానికే గర్వకారణంగా నిలిచే మూడు వంతెనలు నిర్మించిందని తెలిపారు.



"ముంబయిలో సముద్ర వంతెన, జమ్మూకశ్మీర్‌లో చినాబ్ వంతెన, పాంబన్ వంతెనలు అద్భుతమైనవి. ప్రపంచంలో అత్యంత ఎత్తైన వంతెనను చినాబ్ నదిపై, దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెనను ముంబయిలో, దక్షిణాదిలో రామేశ్వరం వద్ద వర్టికల్ రైల్వే వంతెనను నిర్మించాం. భారతరత్న అబ్దుల్ కలాం పుట్టిన గడ్డ రామేశ్వరం. టెక్నాలజీ, ఆధ్యాత్మికత కలగలిసిన పుణ్యభూమి" అని మోదీ పేర్కొన్నారు.

### స్టాలిన్ గైర్హాజరు

మరోవైపు, పాంబన్ వంతెన ఆవిష్కరించిన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గైర్హాజరయ్యారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబంధించి కేంద్రానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య వివాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని కార్యక్రమానికి సీఎం హాజరుకాకపోవడం గమనార్హం. కొత్త పాంబన్ వంతెనను ప్రధాని మోదీ ప్రారంభించిన సమయంలోనే మరోచోట ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్టాలిన్ పాల్గొని ప్రసంగించారు. పార్లమెంటులో రాజ్యాంగ సవరణతో న్యాయమైన డీలిమిటేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియ విషయంలో రాష్ట్ర ప్రజలకు ఉన్న భయాలను తొలగిస్తానని ప్రధాని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్లమెంటరీ సీట్లలో తమ రాష్ట్ర వాటా శాతంలో మార్పు లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2001లో అప్పటి ప్రధానమంత్రి వాజ్‌పేయి పాటించిన నిబద్ధతను నిలబెట్టుకోవాలని కేంద్రానికి సూచించారు. 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ అమలు చేస్తే తమిళనాడు, ఇతర దక్షిణాది రాష్ట్రాలు పార్లమెంటులో న్యాయమైన ప్రాతినిధ్యాన్ని కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రధాన భూభాగాన్ని రామేశ్వరంతో కలుపుతూ ఆధునిక సాంకేతికతతో నిర్మించిన పాంబన్ వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ఈ క్రమంలోనే రామేశ్వరం - తాంబరం ప్రత్యేక రైలును ప్రారంభించగా అది కొత్త వంతెన మీదుగా పరుగులు తీసింది.

# ఎవరికీ ఏ కష్టం వచ్చినా నా తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి

మొదటి పేజి తరువాయి

'సారీ గాయ్స్ - హెల్ప్ చేయలేకపోతున్నా' - మంత్రి నారా లోకేశ్ పోస్ట్

2 ఏళ్లలో ఇళ్ల పట్టాలు: రైల్వే, దేవాదాయ భూముల్లో ఇళ్ల పట్టాలు 2 ఏళ్లలో ఇస్తామని నారా లోకేశ్?? తెలిపారు. అటవీ, ఇరిగేషన్ పరిధిలో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్టమని, అయినా 3 ఏళ్లలో ఇస్తామన్నారు. మొత్తం 7 వేల మంది ఇళ్ల పట్టాలకు దరఖాస్తు చేసుకుంటే 4 వేల మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలోనే ఉన్నారన్నారు. ఇచ్చిన పట్టా రెండు సంవత్సరాల తర్వాత అమ్ముకునే హక్కు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. తన మీద ఉంచిన బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తానన్నారు. ఇచ్చిన హామీలు పద్ధతి ప్రకారం అమలు చేయాలనే ఉద్దేశంతో ఆచితూచి అడుగులు వేస్తున్నామని లోకేశ్?? అన్నారు. స్వచ్ఛ మంగళగిరి పేరుతో కార్యక్రమం చేపట్టామని ప్రతిరోజు పారిశుద్ధ్య కార్మికులు గడపగడపకు వచ్చి చెత్తను తొలగిస్తున్నారన్నారు. అన్నిరంగాల్లో మంగళగిరిని నెం.1గా మార్చేందుకు ప్రజల సహకారం కావాలని విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానని లోకేశ్?? స్పష్టం చేశారు. లబ్ధిదారులు హర్షం: తోబుట్టువు పుట్టింటికి వస్తే బట్టలు పసుపు కుంకుమ పెట్టి ఆదరించిన అన్న తరహాలో మంత్రి నారా లోకేశ్?? ఇళ్ల పట్టాలు పంపిణి చేస్తున్నారని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేసారు. 'ఇది మంచి ప్రభుత్వం' అని చెప్పేందుకు ఇంతకంటే ఏం నిదర్శనం ఉంటుందన్నారు. దశాబ్దాల నాటి కల కేవలం పది నిముషాల్లో పరిష్కారం అవ్వటం ఆనందంగా ఉందన్నారు. మంగళగిరి లో ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



మార్పు కోసం... మరో ఉదయం TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# ఈ 'రీల్స్' రోజుల్లో 'యులీసిస్' చదవగలమా!

ఆధునిక సాహిత్యంలో అత్యంత ముఖ్యమైన, సంక్లిష్టమైన రచనగా పరిగణించబడే జేమ్స్ జాయిస్ 'యులీసిస్' నవలను మొదట చాలామంది పబ్లిషర్లు తిరస్కరించారు. తర్వాత 1922లో పారిస్ లోని 'షేక్స్పియర్ అండ్ కంపెనీ' యజమాని సిల్వియా బీచ్....ఈ 'రీల్స్' రోజుల్లో 'యులీసిస్' చదవగలమా! ఆధునిక సాహిత్యంలో అత్యంత ముఖ్యమైన, సంక్లిష్టమైన రచనగా పరిగణించబడే జేమ్స్ జాయిస్ 'యులీసిస్' నవలను మొదట చాలామంది పబ్లిషర్లు తిరస్కరించారు. తర్వాత 1922లో పారిస్ లోని 'షేక్స్పియర్ అండ్ కంపెనీ' యజమాని సిల్వియా బీచ్ ప్రచురించారు. కానీ అశ్లీలత పేరిట ఈ నవలను త్వరలోనే నిషేధించారు. యు.ఎస్. పోస్టల్ సర్వీసు ఏకంగా నవల కాపీలను తగలబెట్టింది. కథాపరంగా చూస్తే 'యులీసిస్'కు ఎటువంటి ప్రత్యేకతలూ లేవు. అతి సాధారణమైన కథను జాయిస్ ఎలా చెప్పారన్నదే దీని ప్రత్యేకత. డబ్లిన్ నగరంలో కొందరు సాధారణ వ్యక్తుల జీవితంలో ఒకే ఒక్క రోజు (1904 జూన్ 16న), సుమారు 18 గంటలపాటు, జరిగే సంఘటనలను కథగా రాసుకొచ్చారు జేమ్స్ జాయిస్. దైనందిన వ్యవహారాల్లోను, మామూలు సంభాషణల్లోను 'ఆర్ట్'ను ఆయన ఎంత వైవిధ్యంగా చూపగలిగారన్నదే ఈ నవల ప్రత్యేకత. నిజానికి ఇప్పటి ఓటీటీ వెబ్ సిరీస్లు, సినిమాలూ, పుస్తకాల్లో కనిపించేంత అశ్లీలత ఈ నవలలో లేదు. అందువల్ల నేటి పాఠకుడికి ఈ పుస్తకంలో షాక్ వేల్యూ పెద్దగా ఏమీ కనిపించదు. కానీ ఆనాటి మతవిశ్వాసాలనూ, సాంఘిక నియమాలనూ సవాలు చేసిన ఈ నవలకు అప్పటి వ్యతిరేకతను అర్థం చేసుకోవచ్చు. సాహిత్యంలో 'స్ట్రీమ్ ఆఫ్ కాన్షియస్‌నెస్' కథనాలు కొత్తేమీ కాదు. ఉదాహరణకు జులియన్ బార్నెస్ 'ది సెన్స్ ఆఫ్ ఆన్ ఎండింగ్', థామస్ బెర్న్‌హార్డ్ 'ది లూజర్' వంటి నవలల్లో కథంతా ఒకే ఒక్క ముఖ్య పాత్ర తన స్వగతం చెప్పుకుంటున్నట్లు రాశారు. టాల్‌స్టాయ్ 'అన్నా కరెనినా', ఇటీవల నోబెల్ ప్రైజ్ గెలుచుకున్న హాన్ కాంగ్ 'ది వెజిటేరియన్' లాంటి నవలల్లో రెండు లేదా అంతకంటే ఎక్కువ పాత్రల స్వగతాలను ఒక్కొక్కరి దృష్టి కోణం నుంచీ విడదీసి చెబుతారు. ఇప్పుడు జాయిస్ వచనాన్ని పరిశీలిస్తే%-% ఉత్తమ, మధ్యమ, ప్రథమ పురుష- ఈ మూడు రకాల నేరేటివ్‌లూ కథలో ఏ విధమైన క్రమమూ లేకుండా ఒకదాన్నొకటి ఢీ కొడుతూనే ఉంటాయి. అందువల్ల 'యులీసిస్' వచనమంతా అనేక పాత్రల ఆలోచనల అంతర్వాహిని అస్తవ్యస్తంగా పెనవేసుకుని చిక్కులు పడిపోయినట్లుంటుంది. కథలో లియోపోల్డ్ బ్లూమ్, స్టీఫెన్ డెడలస్, మోలీ వంటి ముఖ్య పాత్రలతో బాటు కథ మధ్యలో వస్తూ పోతూ ఉండే ఇతరత్రా పాత్రల 'స్ట్రీమ్ ఆఫ్ కాన్షియస్‌నెస్' కూడా కలగాపులగంగా కలిసిపోయి, జాయిస్ వచనాన్ని పాఠకులకు ఓ పట్టాన కొరుకుడు పడనివ్వదు. పాఠకుడికి ఒక సన్నివేశం ఎలా మొదలవుతుందో, ఎవరు, ఎప్పుడు, ఎక్కడ మాట్లాడడం మొదలు పెట్టారో, సంభాషణ ఎప్పుడు ముగించారో స్పష్టత ఉండదు. వాక్యాల చివర ఫుల్‌స్టాపులూ, కామాలూ ఉండవు. రెండు మూడు పేజీలు పూర్తయినా ఒక్కోసారి వాక్యం ముగింపు కానరాదు. ఇక చివరి అధ్యాయం 'పెనెలోపె'లో అయితే మోలీ అనే పాత్ర స్వగతంగా మొదలైన ఒక వాక్యం మొదట్నుంచి చివరి వరకూ ఆగకుండా అనంతమైన ప్రవాహంలా సాగుతూనే ఉంటుంది. ఏదేమైనా ఐరిష్ సంస్కృతి గురించీ, జేమ్స్ జాయిస్ శైలి గురించీ కనీస అవగాహనలేని సగటు పాఠకుడిని చెయ్యి పట్టుకుని 'యులీసిస్' ఏరు దాటించే 'డిజిటల్ సాయాలు' ఇప్పుడు పబ్లిక్ డొమైన్‌లో అనేకం అందుబాటులో ఉండడం వల్ల ఈ నవల చదవడం ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు తేలికే. నిర్దిష్టమైన మూలం, నేపథ్యం ఉండే ఇద్దరి మధ్య సంభాషణ, వాటి నేపథ్యం తెలియని మూడో వ్యక్తికి అర్థం కాదు. జాయిస్ నవల ఇటువంటి ఒక 'ఇన్‌సైడ్ జోక్' లాంటిది. ఎటొచ్చీ 'యులీసిస్' రాయడం ద్వారా జాయిస్ ఏ ఒక్క వ్యక్తినో గాక మొత్తం ప్రపంచాన్ని తన సంభాషణలో భాగంగా చేసుకునే ప్రయత్నం చేశారు. 'యులీసిస్' శిల్పానికి ఫ్రేమ్ వర్క్‌గా తీసుకున్న హోమర్ కావ్యం 'ఒడిస్సీ' చదివితే ఈ నవల చదవడం తేలికవుతుంది అంటారు కొందరు. కానీ అది అర్ధసత్యం మాత్రమే. కథాపరంగా ఒడిస్సీకీ, యులీసిస్‌కీ పొంతనలుండవు. కానీ జాయిస్ తన స్నేహితులకు ఇచ్చిన 'గిల్బర్ట్ స్కీమా డయాగ్రమ్'లో ప్రతీ అధ్యాయానికీ 'ఒడిస్సీ' నేపథ్యమేమిటో చెప్పే లంకెలుంటాయి. నవల మొదటి 10 ఎపిసోడ్ల వరకూ విపరీతమైన పాండిత్య ప్రకర్ష ప్రదర్శించినా, 'సైరెన్స్' ఎపిసోడ్ మొదలు హాస్యం, వ్యంగ్యం, పేరడీలతో జాయిస్ పామరుల కోసమే ప్రత్యేకించి రాస్తున్నారనిపించేంతగా, కఠినమైన వచనాన్ని కొమ్ములు వంచి ఉన్న పళంగా 180 డిగ్రీల మలుపు తిప్పుతారు జాయిస్. ఆయన వచనం ఆయన సృష్టించిన అనేక పాత్రల వెనక ఎక్కడో నక్కి పాఠకుడితో నర్మగర్భంగా దాగుడుమూతలు ఆడుతున్నట్లు ఉంటుంది. ఆయన తన గురించి ఎన్నో వివరాలను గుక్కతిప్పుకోకుండా చెప్పీచెప్పనట్లు చెబుతూనే, చివరి వరకూ పాఠకుడికి దూరంగా, ఒక అపరిచిత వ్యక్తిగానే మిగిలిపోతారు. జాయిస్ వచనంలో అందరికీ అర్థంకావాలనే ఉబలాటం కనపడదు. "నా గురించి తెలియాలంటే నా ప్రపంచాన్ని నువ్వే ప్రయత్నపూర్వకంగా తెలుసుకోవాలి" అనే కళాకారుడికి ఉండే సాధికారత, అహంకారం జాయ్స్ వచనంలో అణువణువునా కనిపిస్తుంది. జాయిస్ శైలిలో మనకు నవలంతా స్థిరంగా కనిపించే ఒకే ఒక్క నియమం-%-% ఏ నియమాలూ లేకపోవడమే! మొదటి మూడు చాప్టర్లలో చాలా పకడ్బందీగా కనిపించే వాక్య నిర్మాణం తరువాత చాప్టర్లలో పూర్తిగా వీగిపోతుంది. ఇక్కడ నుండీ పాండిత్య ప్రకర్ష తగ్గి జాయిస్ అసలుసిసలు "" మొదలవుతుంది. ఇక్కడ నుండీ జాయిస్ వాక్యనిర్మాణపు సంప్రదాయాలకూ, నవలా రచన విధివిధానాలకూ పూర్తి తిలోదకాలిచ్చేస్తారు.

# బంగ్లా తీరు మారాల్సిందే!



ఏదైనా మోతాదు మించితే వికటిస్తుంది. ఆశించిన ఫలితం రాకపోగా అనవసర ప్రయాస మిగులు తుంది. బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్‌కు ఆలస్యంగానైనా ఇది అర్థమైందో లేదో సందేహమే. గతవారం ఆయన చైనా పర్యటనకు వెళ్లారు. ఆ పర్యటన విజయవంతమైందని బంగ్లా ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంది. కానీ అక్కడ తెలిసీ తెలియకుండా యూనస్ మాట్లాడిన మాటలవల్ల బంగ్లాకు ఒరిగిందేమీ లేకపోగా, ప్రధాని నరేంద్ర మోదీతో చెప్పించుకోవాల్సివచ్చింది. నిరుడు ఆగస్టులో ప్రజా ఉద్యమం పర్యవసానంగా అప్పటి బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పదవి కోల్పోయి మన దేశంలో ఆశ్రయం పొందినప్పటినుంచీ ఇరు దేశాల సంబంధాలూ దెబ్బతిన్నాయి. అక్కడ మైనారిటీ హిందువులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయి. హత్యలు, అత్యా చారాలు అధికమయ్యాయి. మత ఛాందసవాదుల ప్రాబల్యం ఎక్కువైంది. ఈ పరిణామాల అనంతరం ఇరు దేశాలమధ్యా ఉన్నతస్థాయి భేటీ జరగటం ఇదే ప్రథమం. శుక్రవారం థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగిన ఏడు దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాల కూటమి బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా యూనస్‌తో విడిగా భేటీ అయినప్పుడు ఉద్రిక్తతలు పెంచే ప్రకటనలు చేయటం మానుకోవాలని మోదీ సూచించినట్టు చెబుతున్నారు. ద్వైపాక్షిక సంబంధాలు మెరుగు పడాలంటే నిర్మాణాత్మక, ఆచరణీయ వైఖరితో ఉండాలని కూడా సలహా ఇచ్చారట. తమ దేశంపై తప్పుడు ప్రచారం సాగుతోందని బంగ్లా దబాయించినా సామాజిక మాధ్యమాల్లోని వీడియోలు నిజమేమిటో వెల్లడిస్తూ వచ్చాయి. వీటిపై విచారణ జరిపించి బాధ్యులైన వారిని అరెస్టు చేయాలని, ఇవి పునరావృతం కానీయరాదని గతంలోనే మన దేశం డిమాండ్ చేసింది. ప్రస్తుత భేటీలో కూడా మోదీ దీన్ని లేవనెత్తారు. మాజీ ప్రధాని హసీనాను అప్పగించాలన్న యూనస్‌కు... అలా అడగటా నికి ఇది వేదిక కాదని మన విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చెప్పాల్సి వచ్చింది. యూనస్ పూర్వాశ్రమంలో ఆర్థిక శాస్త్ర ఆచార్యుడు. గ్రామీణ బ్యాంకు వ్యవస్థ రూపశిల్పిగా, మైక్రో ఫైనాన్స్ విధాన నిర్ణేతగా బంగ్లా గ్రామీణ ప్రజల జీవనాన్ని మెరుగుపరిచేందుకు చేసినకృషికి 2006లో ఆయనకు నోబెల్ శాంతి పురస్కారం లభించింది. పలు ఐక్యరాజ్యసమితి అనుబంధ సంఘాలకు సారథ్యం వహించారు. ఇదంతా బాగున్నా షేక్ హసీనాతో వచ్చిన విభేదాల కార ణంగా ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. కేసులు వచ్చి పడ్డాయి. మైక్రో ఫైనాన్స్ వ్యవస్థ వల్ల గ్రామీణులకు మేలు కలగకపోగా అప్పుల్లో కూరుకుపోయారన్న ఆరోపణలూ వచ్చాయి. తనకు ససేమిరా పడని హసీనాకు మన దేశం మద్దతుగా నిలిచిందన్న ఆక్రోశం యూనస్‌కు ఉండొచ్చు. ఇరుగు పొరుగు సత్సంబంధాలతో మెలగటం, ఇచ్చిపుచ్చుకోవటం, అభివృద్ధి సాధించటం అత్యవసరమని ఆయన ఇప్పటికీ గ్రహించలేదని చైనాలో ఆయన చేసిన వ్యాఖ్యలు చెబుతున్నాయి. ఈశాన్య భారత్‌లోని ఏడు రాష్ట్రాలూ సముద్రతీరం లేనివని, కనుక ఈ ప్రాంతంలో అందరూ తమపై ఆధారపడక తప్పదని యూనస్ చైనాలో వ్యాఖ్యానించారు. అక్కడితో ఆగలేదు. మౌలిక సదుపాయాలూ, కనెక్టివిటీ సరిగాలేని ఈ ప్రాంతంలో పెట్టుబడులకు భారీ అవకాశాలున్నాయని చైనాకు గుర్తుచేశారు. అది తెలివితక్కువతనమో, మతిమరుపోగానీ... భారత్‌కు రెండువైపులా 6,500 కిలోమీటర్ల పొడవైన విస్తృత తీరప్రాంతం ఉందన్న సంగతి ఆయనకు తట్టలేదు. ఈశాన్యంలో రహదారులు, రైల్వే నిర్మాణం మరింత మెరుగుపరిస్తే... జలరవాణాను పెంచితే దేశంలోని ఏ తీరప్రాంతంనుంచి అయినా విదేశాలకు ఎగుమతులు చేయటం ఎంత పని! యూనస్ వ్యాఖ్యల్ని అపార్థం చేసుకున్నారని బంగ్లా విదేశాంగ శాఖ ముక్తాయిస్తోంది. కానీ సమయమూ,సందర్భమూ గమనిస్తే అది నిజం కాదనిపిస్తుంది. తాము పాకిస్తాన్‌తోపాటు చైనాకు దగ్గర కాబోతు న్నామని మన దేశాన్ని నేరుగా హెచ్చరించటమే ఇది. బంగ్లాదేశ్‌కు ఆర్థిక కష్టాలు దండిగానే ఉన్నాయి. అందులో కొన్ని స్వయంకృతం. బంగ్లాకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిలిపేశారు. హసీనా పదవీచ్యుతి తర్వాత అక్కడ మతఛాందసుల వీరంగంతో మన దేశం కూడా బంగ్లాను దూరం పెట్టింది. దాంతో నిధుల లేమితో అది సతమతమవుతోంది. ఇటీవల బియ్యం కొరత ఏర్పడి అది పాకిస్తాన్‌ను ఆశ్రయించినా అక్కడినుంచి చాలినంత అందలేదు. పైగా భారత్‌నుంచి వచ్చే బియ్యంతో పోలిస్తే వ్యయం తడిసి మోపెడవుతోంది. ప్రధాన సలహాదారయ్యాక యూనస్‌ను మన ప్రభుత్వం అభినందించినా, భారత్‌లో పర్యటించాలని ఆహ్వానం పంపలేదు. అందుకే తొలి పర్యటనకు యూనస్ కావాలని చైనాను ఎంచుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే చైనాను ఆకాశానికెత్తి మనల్ని చిన్నబుచ్చే యత్నం చేశారు. ఇంతచేసినా 210 కోట్ల డాలర్ల పెట్టుబడికి చైనా సమ్మతించింది. దాదాపు వంద కంపెనీలు 100 కోట్ల డాలర్లమేర మదుపు చేయటానికి అంగీకరించాయి. ఈ రెండు ప్రతిపాదనలకూ నిర్దిష్ట గడువు లేదు. ఎప్పుడొస్తాయో తెలియదు. కానీ బంగ్లాకు తక్షణసాయం కావాలి. అది అధిక ధరలతో, నిత్యావసరాల కొరతతో సతమతమవుతోంది. మత ఛాందసులు ఈ స్థితిని తమకు అను కూలంగా మలుచుకునే పనిలో ఉన్నారు. మోదీ అన్నట్టు సుస్థిర, ప్రజాతంత్ర, శాంతియుత దేశ మన్న అభిప్రాయం కలిగించినప్పుడే బంగ్లాకు అన్నివైపులనుంచీ సాయం అందుతుంది. అరాచక శక్తులకు ఆటపట్టయితే, భారత్ వ్యతిరేకతే ఊపిరిగా బతుకుతానంటే ప్రయోజనం శూన్యం. యూనస్ ఈ సంగతిని ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది.

# వారి దయ, జనం ప్రాప్తం... అదే పీఫోర్!

'ఏరు దాటకముందు ఓడ మల్లయ్య... దాటిన తర్వాత బోడి మల్లయ్య!' %-% ఇది పాత సామెత. ఎన్నికలకు ముందు 'సూపర్ సిక్స్'... ఎన్నికలయ్యాక 'పీఫోర్' ఇది కొత్త సామెత. ఎన్ని కల్లో గెలవడానికి చంద్రబాబు ఎంత అలవికాని హామీలిస్తారో గెలిచిన తర్వాత వాటిని ఎలా అటకెక్కిస్తారో తెలుగు ప్రజలందరికీ తెలిసిన విషయమే. ఈ బోడి మల్లయ్య వైఖరిపై వై.ఎస్. రాజశేఖరరెడ్డి, రోశయ్య వంటి పెద్దలు వేసిన సెటైర్ల వీడియోలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు ఐదొందలకు పైగా వాగ్దానాలు చేశారు. అన్నిట్లోకి ప్రధానమైన హామీ... రైతులకు సంపూర్ణ రుణ మాఫీ. ఎన్నికల నాటికే 87 వేల కోట్లకు పైగా ఉన్న రైతు రుణాల సంపూర్ణ మాఫీ రాష్ట్ర వనరులతో సాధ్యం కాదని, ఆ హామీని ఇవ్వడానికి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నిరాకరించారు. కానీ, ఏరు దాటడమే ముఖ్య మని భావించే చంద్రబాబు రెట్టించిన ఉత్సాహంతో ఆ హామీని అమలు చేస్తానని ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ రకంగా అమలు చేశారన్నది రాష్ట్ర రైతాంగానికి తెలుసు. ఇప్పుడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు బదులుగా కేంద్రం విడుదల చేసిన గణాంకాల సాక్షిగా దేశ ప్రజలందరికీ చంద్రబాబు రైతు రుణమాఫీ బండారం బట్టబయలైంది. సరిగ్గా వారం రోజుల కిందనే కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఈ గణాంకాలను సమర్పించింది. 2018 జూలై నుంచి 2019 జూన్ మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ రైతుల సగటు రుణభారం రూ.2,45,554గా ఉన్నట్టు ఈ సమాధానం వెల్లడించింది. కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉండే జాతీయ శాంపిల్ సర్వే కార్యాలయం (ఎన్‌ఎస్‌ఎస్‌ఓ) రూపొందించిన జాబితా ప్రకారం దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే కూడా ఆంధ్ర ప్రదేశ్ రైతుల రుణభారం అధికంగా ఉన్నది. ఇది చంద్రబాబు గద్దె దిగేనాటికి రైతాంగ పరిస్థితి. సంపూర్ణ రుణమాఫీ వాగ్దానం ఒక ప్రహసనం అని చెప్పేందుకు ఇంతకంటే పెద్ద రుజువు ఏముంటుంది? జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తర్వాత, అంటే 2021 జూలై %-% 2022 జూన్ మధ్యకాలంలోని ఏపీ రైతుల సగటు రుణభారం 66,205 రూపాయలకు తగ్గిపోయింది. ఇది కూడా ఎన్‌ఎస్‌ఎస్‌ఓ తయారుచేసిన లెక్కే. రాజ్యసభలో కేంద్రం వెల్లడించినదే. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా కార్యక్రమాన్ని అమలు చేయడంతోపాటు, క్రమం తప్పకుండా బాకీ తీర్చే రైతులకు సున్నా వడ్డీ పథకాన్ని కూడా అమలు చేయడం వల్ల కలిగిన సత్ఫలితమిది. చంద్రబాబు బూటకపు హామీల అమలు తీరుకూ, జగన్ సంక్షేమ పథకాల అమలు తీరుకూ మధ్యన ఉండే తేడాను చెప్పడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే! మొన్నటి ఎన్నికల్లో చంద్రబాబు కూటమి చేసిన వాగ్దానాల్లో అతి ప్రధానమైనది 'సూపర్ సిక్స్'. పది నెలల తర్వాత కూడా ఈ ఆరు పథకాల ప్రారంభం ఆచరణకు నోచుకోలేదు. ఒక్క దీపం పథకంలో భాగంగా ఇవ్వాల్సిన మూడు సిలిండర్లకు బదులు ఒక సిలిండర్‌ను అందజేసి మమ అనిపించుకున్నారు. 'సూపర్ సిక్స్' అమలు చేయాలంటే ఈ సంవత్సరానికి అవసరమైన 70 వేల కోట్ల రూపాయలకు బదులు బడ్జెట్‌లో 17 వేల కోట్లే కేటాయించడాన్ని బట్టి రెండో సంవత్సరం కూడా ప్రధాన హామీ అమలు లేనట్టేనని భావించవలసి ఉంటుంది. ఇప్పుడు దాన్ని మరిపించడానికి 'పీఫోర్' అనే దానధర్మాల కార్యక్ర మాన్ని చంద్రబాబు ముందుకు తోస్తున్నారు. ఇక 'సూపర్ సిక్స్' జోలికి వెళ్లరని చెప్పడానికి ఇటీవల చంద్రబాబు చేసిన వింత వ్యాఖ్యానం కూడా ఒక రుజువని చెప్పవచ్చు. జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమ కార్య క్రమాలన్నీ ఒక ఎత్తు %-% తాను పెంచి అమలుచేస్తున్న పెన్షన్ కార్యక్రమం ఒక ఎత్తని ఒక విచిత్రమైన పోలికను ఆయన తీసుకొచ్చారు. ఈ రెండూ సమానమే కనుక ఇక అదనంగా చేసేదేమీ లేదనేది ఆయన మనోగతం కావచ్చు. కానీ ఈ పోలిక నిజమేనా? 'సూపర్ సిక్స్'తో సహా మేనిఫెస్టోలోని మొత్తం హామీల్లో వెయ్యి రూపాయల పెన్షన్ పెంపు ఒక్కదాన్నే చంద్ర బాబు ప్రభుత్వం అమలు చేస్తున్నది. అది కూడా సంపూర్ణంగా కాదు! ఎస్సీ, బీసీలకు యాభయ్యేళ్ల నుంచే వృద్ధాప్య పెన్షన్‌ను అమలు చేస్తానని కూటమి మేనిఫెస్టో చేసిన హామీని విస్మరించారు. ఆ రకంగా ఈ పది నెలల్లో ఎగవేసిన సొమ్మెంతో అంచనా వేయవలసి ఉన్నది. దేళ్ళ పదవీకాలంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా 2,73,756 కోట్ల రూపా యలను జనం ఖాతాల్లో వేసింది. ఇతర పథకాల (నాన్%-%డీబీటీ) ద్వారా 1,84,604 కోట్ల రూపాయలను పంపిణీ చేసింది. మొత్తం ప్రజా సంక్షేమ పథకాల కోసం ఐదేళ్ళలో వెచ్చించిన సొమ్ము 4,58,360 కోట్లు. అంటే ఏడాదికి రమారమి 92 వేల కోట్లు. ఈ కాలంలో వరసగా రెండేళ్లు కోవిడ్ దాడులు జరిగిన విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలి. జగన్ సర్కార్ 66 లక్షల పైచిలుకు మందికి మూడు వేల రూపాయల చొప్పున నెలకు సుమారుగా రెండు వేల కోట్ల మేర పెన్షన్లు అందజేసింది. పెన్షనర్లలో మూడు లక్షలమందికి కత్తెర వేసిన చంద్రబాబు ప్రభుత్వం ఒక వెయ్యి రూపాయల చొప్పున పెంచి నెలకు 2,700 కోట్లు పంపిణీ చేస్తున్నది. ఈ పెరుగుదల నెలకు ఏడు వందల కోట్ల చొప్పున సంవత్సరానికి



8,400 కోట్లు. ఇది జగన్ సర్కార్ ఏడాదికి సంక్షేమం కింద ఖర్చుపెట్టిన 92 వేల కోట్లకు సమానమేనని చంద్రబాబు వాదిస్తున్నారు. ఎట్లా సమానమవుతుందని ఎవ రైనా ప్రశ్నిస్తే 'ఎర్ర బుక్కు'లో పేరు రాసుకుంటారట! 'సూపర్ సిక్స్' హామీల నుంచి జనం దృష్టిని మళ్లించడానికి చంద్రబాబు ఒక కొత్త నామవాచకాన్ని రంగంలోకి దించారు. అదే 'పీ%-%ఫోర్' (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్‌నర్‌షిప్). దీని ప్రకారం సమాజంలోని అగ్రశ్రేణి పది శాతం సంపన్నులు సామాజిక బాధ్యత తీసుకుని అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను ఉద్ధరించాలట! సంపన్నులు ధర్మకర్తలుగా వ్యవహరిస్తూ పేదలను ఆదుకోవాలనే సిద్ధాంతాలు ఇప్పటివి కావు. పేద, ధనిక తేడాలు సమాజంలో ఏర్పడ్డప్పటి నుంచి ఉన్నాయి. చంద్రబాబు దానికి కొత్త పేరు పెట్టుకున్నారు. అంతే తేడా! కానీ ఈ సిద్ధాంతంతో అంతరాలు తొలగిపోయిన సమాజం చరిత్రలో మనకెక్కడా కనిపించదు. ఏపీలో ఆదాయం పన్ను చెల్లిస్తున్న అధికాదాయ వర్గాలవారు ఎనిమిది లక్షల మందేనట! మరోపక్క పేదరికం కారణంగా తెల్ల రేషన్‌కార్డు లున్న కుటుంబాలు కోటీ నలభై ఎనిమిది లక్షలు. చంద్రబాబు 'పీ%-%ఫోర్' సిద్ధాంతపు డొల్లతనాన్ని ఎత్తిచూపుతూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి ఈ గణాంకాలను ఉటంకించారు. ఆదాయం పన్ను చెల్లించేవారి సంఖ్య ఈ లెక్కన రెండు శాతం కూడా లేదు. అందులోనూ వేతన జీవుల సంఖ్యే ఎక్కువ. వీళ్లకు సేవా కార్యక్రమాలు చేసేంత స్థోమత ఉండదు. ఈ లెక్కన కాస్త అటూఇటుగా ఒక్కశాతం మందే పేదల బాధ్యత తీసు కోవాలి. తెల్లకార్డుల సాక్షిగా పేదలు 90 శాతం మంది. ఇందు లోంచి 70 శాతాన్ని తొలగిస్తూ 20 శాతం మంది పేదలను మాత్రమే 'పీ%-%ఫోర్' స్కీములోకి చేర్చుకున్నారు. ఈ పేదల మీద తనకు ఏ రకమైన అభిప్రాయాలున్నాయో మొన్నటి ఉగాది నాడు జరిగిన సభలో స్వయంగా చంద్రబాబు వెల్లడించారు. 'ఈ బీసీల ఆలోచనంతా ఆ పూట వరకే! సభకొచ్చారు. మధ్య లోనే లేచి వెళ్లారు. మార్గదర్శులు (సంపన్నులు) మాత్రం కూర్చునే ఉన్నార'ని పేదలను ఈసడిస్తూ సంపన్నులను మెచ్చు కున్నారు. పేదవాళ్లకు క్రమశిక్షణ ఉండదనీ, ముందుచూపు ఉండదనీ, డబ్బున్నవాళ్లే పద్ధతైనవాళ్లనే అభిప్రాయంలోంచి మాత్రమే అటువంటి మాటలు వస్తాయి. పేదల పట్ల చంద్ర బాబు ఈసడింపు ధోరణికి ఇదొక్కటే ఉదాహరణ కాదు. చాలా ఉదంతాలున్నాయి. ఎస్.సీల గురించి, బీసీల గురించి గత పదవీ కాలంలో చేసిన కామెంట్లు ప్రజలకు ఎల్లకాలం గుర్తుంటాయి. 2013లో చేసిన కంపెనీల చట్టం సెక్షన్ 135 ప్రకారం కార్పొరేట్ కంపెనీలన్నీ వాటి లాభాల్లో రెండు శాతానికి తగ్గకుండా సామాజిక సేవా రంగాలపై ఖర్చు చేయాలి. అది చట్ట బద్ధమైన బాధ్యత. దయాదాక్షిణ్యం కాదు. సగటున దేశ వ్యాప్తంగా సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద 15 వేల కోట్ల రూపాయలను ఇప్పటికే ఖర్చు చేస్తున్నారు. దీన్ని ఏపీ భాగం కింద విడదీస్తే వెయ్యి కోట్ల లోపే ఉంటుంది. స్వయంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకుని పనిచేస్తే రెండు వేల కోట్లో, మూడు వేల కోట్లో రావచ్చు. ఈ సొమ్ముతో ఇరవై శాతం మంది జీవితాల్లో వెలుగులు పూయించాలని ఆయన ఆలో చిస్తున్నారు.ప్రతి పౌరునికీ జీవించే హక్కును మాత్రమే కాదు, గౌరవప్రదంగా జీవించే హక్కును భారత రాజ్యాంగం ప్రసాదించింది. 21వ అధికరణం ప్రకారం గౌరవప్రదమైన జీవనం ప్రతి వ్యక్తికీ ప్రాథమిక హక్కు. ఈ హక్కును ప్రభుత్వం సంరక్షించాలి. అందుకు విరుద్ధంగా నలుగురు డబ్బున్న వాళ్లను పోగేసి వేదికపై కూర్చోబెట్టి, వేదిక ముందు పేదల్ని చేతులు జోడించి కూర్చు నేలా చేసి, 'ఒక అయ్యగారి సాయం పదివేలు, ఒక దొరగారి సాయం ఇరవై వేలం'టూ వేలం పాటలు పాడటం రాజ్యాంగ విరుద్ధం. అందుకే సీఎం సభ నుంచి పేద ప్రజలు మధ్యలోనే నిష్క్రమించి ఉంటారు. ముందుచూపు లేక కాదు, మోకరిల్లడం ఇష్టం లేక వెళ్లిపోయుంటారు. అందరికీ నాణ్యమైన విద్యను ఉచితంగా అందుబాటులోకి తేవడం, అందరికీ మేలైన వైద్య సదుపాయాలు లభించేలా చేయడం, అందరూ సమాన స్థాయిలో పోటీపడగలిగే లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్‌ను తయారు చేయడానికి ప్రభుత్వాలు పూనుకోవాలని రాజ్యాంగం ఆదేశిస్తున్నది. రాజ్యాంగ ఆదేశాన్ని మన్నించడమే ప్రజాస్వామ్య ప్రభుత్వపు ప్రాథమిక విధి.

దిద్దుబాటా... ఇంకో పొరపాటా?

ఉస్మానియా యూనివర్సిటీకి ఉద్యమాల పుట్టినిల్లుగా పేరుండేది. ఉద్యమాల పర్యవసానంగా పుట్టిన యూనివర్సిటీ హైదరా బాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం. ఒక భావోద్వేగ పూరితమైన నేపథ్యం హెచ్‌సీయూ ఆవిర్భావానికి కారణమైంది. 1969, 1972 సంవత్సరాల్లో రెండు ఉధృతమైన ప్రత్యేక రాష్ట్ర ఉద్య మాలను తెలుగు నేల చూడవలసి వచ్చింది. ఆ ఉద్యమాలను చల్లార్చి ఉమ్మడి రాష్ట్రాన్ని కొనసాగించడం కోసం ఒక రాజీ ఫార్ములాగా ఆరు సూత్రాల పథకాన్ని కేంద్రం ముందుకు తెచ్చింది. అందులో ఒక అంశం హైదరాబాద్‌లో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు! విద్యారంగంలో వెనుకబాటుతనా నికి గురైన ప్రాంతంగా ఉన్న తెలంగాణలో ఒక ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ఏర్పాటు, రాష్ట్ర రాజధానిలో ఆంధ్ర ప్రాంత విద్యార్థులకు కూడా సమాన అవకాశాలు లభించే విధంగా దాన్ని కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఉభయతారకంగా ఉంటుందని భావించారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ అవసరమైంది. 32వ సవరణ ద్వారా 371వ అధికరణానికి 'ఈ' అనే సబ్‌క్లాజ్‌ను జోడించారు. పార్లమెంట్ ఒక చట్టం ద్వారా హైదరాబాద్‌లో ఒక 'సెంట్రల్' యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ఈ క్లాజ్ అవకాశం కల్పించింది. ఆ మేరకు హైదరాబాద్ విశ్వవిద్యాలయ చట్టం 1974ను పార్లమెంట్ ఆమోదించింది. అదే సంవత్సరం సెప్టెంబర్‌లో గెజిట్‌లో ఈ చట్టాన్ని ప్రచురించారు. భారత రాజ్యాంగంలో 371వ అధికరణం కింద ప్రస్తావించిన ఏకైక విశ్వవిద్యాలయం హెచ్‌సీయూ మాత్రమే! అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారుగా 2,300 ఎకరాల భూమిని హైదరాబాద్ నగర కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గచ్చిబౌలి ప్రాంతంలో కేటాయించింది. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడమో, లేక ప్రైవేట్ వ్యక్తుల నుంచి సేకరించడమో చేయలేదు. పూర్వపు హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల పరిధిలో వాటిని ఆనుకొని ఉన్న ఇతర జిల్లాల్లో ఉన్న భూములన్నీ నవాబ్ సొంత భూములుగా ('సర్ఫెఖాస్'గా) పరిగణించేవారు. పోలీస్ యాక్షన్ తర్వాత 'హైదరాబాద్ స్టేట్' ఇండియన్ యూని యన్‌లో విలీనమైంది. నైజాం... భూములన్నీ హైదరాబాద్ స్టేట్‌కు వారసత్వంగా లభించాయి. ఇందుకోసం మీర్ ఉస్మాన్ అలీఖాన్ జీవించి ఉన్నంతకాలం పెద్దమొత్తంలో కేంద్ర ప్రభుత్వం ప్రతియేటా రాజభరణం చెల్లించింది. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు తర్వాత హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాల భూములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్ నగరంలో డజన్లకొద్దీ కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటుకు ఈ భూముల లభ్యతే కారణం. హెచ్‌సీయూను ఒక ప్రతిష్ఠాత్మక విద్యా కేంద్రంగా మలచాలని కేంద్రం భావించినందు వల్ల అప్పటికి ప్రపంచ స్థాయిలో పేరున్న యూనివర్సిటీలను దృష్టిలో పెట్టుకొని వాటి స్థాయిలోనే భూములను కేటాయించాలని భావించారు. ఈ భూములను కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక జీవోను కూడా విడుదల చేసింది. కాకపోతే భూముల రిజిస్ట్రేషన్ జరగలేదు. అటువంటిది అవసరమని కూడా నాటి యూని వర్సిటీ పాలకవర్గాలు భావించలేదు. హెచ్‌సీయూకు చీఫ్ రెక్టార్‌గా ఒక గౌరవ హోదా కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పార్లమెంట్ చట్టపరంగానే కట్టబెట్టింది. కంచే చేను మేస్తుందని ఎవరు భావిస్తారు! అందువల్ల టెక్నికల్‌గా ఆస్తుల బదలాయింపు జరగలేదు. కేంద్ర ప్రభుత్వం ఆశించినట్టుగానే హెచ్‌సీయూ ప్రతి ష్ఠాత్మక విద్యా కేంద్రంగానే వెలుగొందింది. వారసత్వంగా సంక్ర మించిన భూమిని కేటాయించడం, గౌరవ హోదాను అనుభవించడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఖర్చంతా యూజీసీ పద్దులే భరించాయి. యూనివర్సిటీని స్థాపించిన యాభయ్యేళ్లకు దాని భూములపై ఇప్పుడు జాతీయస్థాయిలో వివాదం జరుగుతున్నది. నిజానికి పాతికేళ్ల కిందనే ఈ చర్చను లేవనెత్తి ఉండాలి. ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు అప్పటి మీడియా కరపత్రికల్లా వ్యవహరించడం వల్ల, కేంద్రంలో కూడా ఆయన మిత్రపక్షమే ఉన్నందువల్ల చర్చ జరగలేదు. యూనివర్సిటీకి కేటాయించిన 2300 ఎకరాల్లో 800 ఎకరాల సంతర్పణ వివిధ సంస్థల పేర్లతో ఇష్టారాజ్యంగా జరిగిపోయింది. హ్యాగిలిన దాంట్లో 400 ఎకరాల భూమిని తాడూ బొంగరం లేని క్రీడా నిపుణుల పేరుతో బిల్లీరావు అనే వ్యక్తికి కారుచౌకగా చంద్రబాబు కట్టబెట్టారు. అదీ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, కేబినెట్ అనుమతి కూడా లేకుండానే ఈ కేటాయింపులు జరిగాయి. ఈ నాలుగొందల ఎకరాలు చాలవని ఎయిర్‌పోర్టు సమీపంలో మరో నాలుగొందల యాభై ఎకరాలను కూడా కట్టబెట్టారు. ఆనాటికి దేశంలోని అతిపెద్ద స్కాముల్లో ఈ బిల్లీరావు భూబాగోతం కూడా ఒకటి. వెంటనే ఎన్నికలు రావడం, చంద్రబాబు ప్రభుత్వం ఓడిపోవడం, తదనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఈ అక్రమ కేటాయింపును రద్దు చేయడం తెలిసిన విషయాలే! రద్దును సవాల్ చేస్తూ బిల్లీరావు కోర్టుల్ని ఆశ్రయించి ఇరవయ్యేళ్లపాటు వ్యాజ్యాన్ని నడిపాడు. రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగానే నిలవడంతో ఇరవయ్యేళ్ల తర్వాత గత సంవత్సరమే సుప్రీంకోర్టు తుది తీర్పునిస్తూ ఈ 400 ఎకరాలు ప్రభు త్వానివేనని తేల్చేసింది. కేవలం టెక్నికల్‌గానే ప్రభుత్వ భూములు అనుకోవాలి. యూనివర్సిటీకి ఈ భూములను కేటాయించినట్టు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి రామచంద్రారెడ్డి యూనివర్సిటీ అధికా రులకు 1975లోనే ఫిబ్రవరి

## కన్నుల పండువగా శ్రీ సీతారామచంద్రుల కళ్యాణం

- యంకె నాగరాజు రావు



పత్తికొండ :- పత్తికొండ మండలం రామచంద్రపురం గ్రామంలో వెలసిన శ్రీసీతారాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు యంకె నాగరాజు రావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆదివారం వేకువ ఝామున శ్రీసీతారాముల మూల మూర్తులకు, ఉత్సవ మూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించి, నూతన పట్టువస్త్రాలు, ఆభరణాలు ధరింపజేసి, వివిధ రకాల పూలమాలలతో సుందరంగా అలంకరణ చేసి, అర్చనలు చేసి, గంధపుష్ప ధూపదీప నైవేద్యం సమర్పించి మంగళహారతి ఇచ్చామని తెలిపారు. శ్రీసీతారాముల ఉత్సవ మూర్తులను మేళతాళాలతో, మంగళ వాయిద్యాలతో కళ్యాణ మండపం లోకి వెంటపెటేసి, ప్రత్యేక పూజలు చేశామన్నారు. మాంగళ్య పూజ చేసి, వేద మంత్రోచ్ఛరణలతో, మేళతాళాలతో, మంగళ వాయిద్యాలతో అశేష భక్తజనులు వీక్షిస్తుండగా శ్రీమతి కుందారామలక్ష్మి శ్రీ రామస్వామి దంపతులచే శ్రీ సీతారామచంద్రుల కళ్యాణోత్సవం ను నేత్రోత్సవంగా నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు కళ్యాణ శ్రీ సీతారామచంద్ర మూర్తులను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి, ముడుపులు, కానుకలు సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి, ఆశీర్వాదం చేశారు. శ్రీమతి కుందారామలక్ష్మి శ్రీ రామస్వామి దంపతులచే భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించినట్లు ఆలయ అర్చకులు యంకె నాగరాజు రావు తెలిపారు.



## డా.బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతిని జయప్రదం చేయండి!

- కరపత్రములను విడుదల చేసిన ఉత్సవ కమిటీ నేతలు



కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు. : భారత రాజ్యాంగ నిర్మాత, డా. బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14న ఎమ్మిగనూరు పట్టణంలో... మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణం నందు భారత రాజ్యాంగం ఆమోదించి 75 ఏళ్లు నిండిన సందర్భంగా వేలాది మంది దళిత, బహుజన,గిరిజనులతో... రాజ్యాంగ వజ్రోత్సవాలను తలపెట్టినట్లు డా.బి.ఆర్. జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ యస్.దేవ సహాయం, కమిటీ చైర్మన్ పరె గెల భాస్కర్, కమిటీ వైస్ చైర్మన్ బుడగ జంగం రుద్రాక్షల పెద్దయ్య లు తెలిపారు. సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ నాయకులు కదిరికోట ఆదెన్న, జి.ఆనంద్ చైతన్య మాదిగ ఇతర నేతలతో కలిసి కరపత్రములను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మునుపెన్నడూ జరగని రీతిలో.. ఏప్రిల్ 14న ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఆది ఆంధ్ర పాఠశాల, ఎం.బి. చర్చి దగ్గర నుండి సభా స్థలం వరకు భారీ ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం జరిగే అంబేద్కర్ జయంతోత్సవ సభ, రాజ్యాంగం వజ్రోత్సవ వేదికల్లో వేలాదిమందిని ఉద్దేశించి వక్తలు ప్రసంగిస్తారని తెలిపారు. ర్యాలీలో యువకుల చేత కర్ర సాము విన్యాసాలు, కోలాటాలతో పాటు వందకు పైగా డప్పులతో "దరువు" ఉంటుందన్నారు. కర్నూలుకు చెందిన ప్రజా నాట్య మండలి వారిచే సి ర్యాలీలో నృత్య ప్రదర్శన జరుగుతోందన్నారు. కావున ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాల ప్రజలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో... అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డి.బాలయ్య, మాల ఉసేని, టీచర్ ఎరుకల కృష్ణ, టీచర్ ఆరికంటి భాస్కర్, గంజహళ్లి మహాదేవ్ మాదిగ, బుడగ జంగం రుద్రాక్షల దస్తగిరి,యస్.రాజు, సోగనూరు ఆనందరావు, కనకవీడు రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని, కలుగొట్ల మాల రాజా రమేష్, సుమాల అంతోని లతోపాటు వివిధ గ్రామాల ప్రతినిధులు గుడికల్ స్వామి దాసు, కోటేకల్ బాలస్వామి, బనవాసి జేమ్స్, గురజాల దేవరాజు, ముగతి నరసన్న, హాలహర్వి బుదూరు ప్రకాశం, గంగవరం శాంతిరాజు, కె. తిమ్మాపురం మల్లేష్, గార్లదిన్నె ప్రకాశం, పూల చింత నగేష్, ఇబ్రహీంపురం యేసు రాజు, చిన్న కొత్తిలి జయరాజు, కడివెల్ల పరమేష్, కందనాతి దేవదాసు, కంబలదిన్నె రాముడు, దేవబెట్ట హనుమంతు, టి. సోమల గూడూరు రాజు, ఎమ్మిగనూరు పట్టణం నాయకులు అలవాల నాగరాజు, కూలూరు ఇసాక్, కదిరి కోట అశోక్ ఆర్ట్స్, ఎరు కల శివ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## సమతా సైనిక్ దళ్ అంటే మాటలతో కాదు చేతల్లో పని చేసి చూపిస్తాం

మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి రంగయ్య

ఆనందబాష్పలతో కన్నీళ్లు పెట్టుకున్న కుటుంబ సభ్యులు

నిర్జీవం అవుతున్న జాతులలో పునర్జీవం పోస్తున్న యువ నాయకుడు రంగయ్య




కర్నూలు జిల్లా : యెమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం నాగలదిన్నె లో జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపిన అక్క తమ్ముళ్ల ఆత్మహత్యల కేస్ ను ప్రతిష్టత్మాకంగా తీసుకున్న సమతా సైనిక్ దళ్ నిరంతర పోరాట ఫలితం తో దళిత మాల పరశు రాముడు కుటుంబం కి దాదాపుగా ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల రూపాయలు రిలీఫ్ ఫండ్ ఇప్పించడం జరిగింది. అగ్రకుల అహంకారుల ఆధిపత్యం లైంగిక వేధింపులకు బలి అయిన మా జాతి బిడ్డల కోసం ఎన్ని ఒత్తిడి లు బెదిరింపులకు ఎక్కడ తల్లోగ్గకుండా నిందితులను రిమాండ్ చేయడం లో ప్రధాన పాత్ర పోషించింది. దాదాపు ఒకటిన్నర సంవత్సరం నుండి చేస్తున్న పోరాటం ఫలితంగా ప్రభుత్వం దిగొచ్చి రిలీఫ్ ఫండ్ ను ఇవ్వడం కుటుంబం లో ఆనంద భాష్పాలతో కుటుంబ సభ్యులు తబ్బిబ్బి అయ్యారు. కుటుంబం లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని కూడా సమతా సైనిక్ దళ్ ప్రతిపధాన జిల్లా కలెక్టర్ గారి దృష్టిలో పెట్టింది. కలెక్టర్ గారు కూడా హామీ ఇచ్చారు. ఈ పోరాట పటిమ కేవలం సమతా సైనికులకె దక్కుతుంది. జిల్లా వ్యాప్తంగా అనాతి కాలం లోనే సమతా సైనిక్ దళ్ మంచి పేరు సంపాదించుకోవడం చాలా గర్వం గా ఉందని రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య గారు హర్షం వ్యక్తం చేశారు. మాటల్లో కాదు చేతల్లో చేసి చూపించే సైనికులు మాకు ఉండటం చాలా గర్వంగా ఉందని రంగయ్య గారు తెలిపారు. మా రాష్ట్ర నాయకులు పాలేటి మహేశ్వర రావ్ గారు పిల్లి సురేంద్ర బాబు గారి స్పందన మర్చిపోలేమని వారి సహకారం జాతి ఎప్పటికి మరువదని తెలిపారు. మరిన్ని పోరాటాలకు యువత సమతా సైనికులు సిద్ధం గా ఉండాలని పిలుపునిచ్చారు.

## శ్రీరామనవమికి పానకం పంపిణీ శ్రీరామచంద్రుడు మాకు ఆదర్శం. పురుషోత్తం రెడ్డి.



పీలేరు :శ్రీరామనవమి పురస్కరించుకొని కలికిరి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు బూడుదోటి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కలికిరి టమోటామార్కెట్ యార్డులో సుమారు 300 మందికి పానకం పంపిణీ చేయడం జరిగింది. అంతరం ధరణి హొటల్ హొటల్ వద్ద రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి జనార్ధన్ రెడ్డి, వెంకటరమణారెడ్డి తాతిరెడ్డి, ప్రతాప్ రెడ్డి వెంకటరమణారెడ్డి లు పానకం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి ఒకే మాట ఒకే బాట సత్య వాక్య పరిపాలకుడు అయినా శ్రీరామచంద్రుని ఆదర్శంగా తీసుకొని పానకం పంపిణీ చేయడం జరిగిందని ఆయన అడుగుజాడల్లో నడవాలని రామరాజ్యం రావాలని లోకం సుభిక్షంగా ఉండాలని రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని ఆ శ్రీరామచంద్రుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.

# పల్లెసాక్షి జర్నలిస్టుల పై దాడి పిరికిపందల చర్య...

- విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల పై దాడి చేయడం హేయమైన చర్య
- రాజకీయంగా కక్షలు ఉంటే రాజకీయంగా చూసుకోవాలి
- జర్నలిస్టును టార్గెట్ చేసి దాడి చేయడం పిరికిపందల చర్య
- దాడి చేసిన వారిపై హత్యా యత్నం కేసులు నమోదు చేయాలి
- జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి ఏపీయుడబ్ల్యూజే డిమాండ్
- జర్నలిస్టుల పై దాడిని ఖండించిన ఏపీయుడబ్ల్యూజే నేతలు

విలేఖరి పై దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు





దేవనకొండ : టుడే పల్లె సాక్షి విలేఖరి పై దాడి ఘటనపై సోమవారం జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాలు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ముందుగా అంబేద్కర్ సర్కిల్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, తాసిల్దార్ ప్రసాద్ రావుకు వినతి పత్రం అందజేశారు. తదనంతరం ఏపీయుడబ్ల్యూజే పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షులు సాలురంగుడు,జాబీ గౌరవ అధ్యక్షులు రంగన్న, జై భీమ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ.. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఒక బాధ్యత గల రిటైర్డ్ ఆర్మీ అక్రమంగా ప్రభుత్వ భూముల్లో తన సొంత జెసిబి తో మట్టి తీస్తుంటే, విషయం తెలుసుకున్న పల్లె సాక్షి విలేఖరి మాదిగ భీమలింగడు, మరియు ఇతర పత్రిక విలేఖరులు కలిసి, సంఘటన స్థలానికి వెళ్లి ఫోటోలు తీస్తుండగా జెసిబి యజమాని రిటైర్డ్ ఆర్మీ కన్నప్ప విలేఖరి భీమలింగడుపై విచక్షరహితంగా దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఒక బాధ్యత గల దేశ సైనికుడు పై ఉండి నీ సొంత స్వలాభం కొరకు ప్రభుత్వానికి సంబంధించిన గుట్టలను, కొండలను తవ్వేస్తుంటే విలేకరులు వాటిని చిత్రకరిస్తుంటే వారి సెల్ ఫోన్ లాక్కొని విచాక్ష రహితంగా దాడి చేయడం సబబు కాదన్నారు. అవినీతిని ఎత్తి చూపడమే విలేకరి పని అని అలాంటి మా పైన దాడి చేసి చంపడానికి ప్రయత్నించడం ఇది ఎంతవరకు కరెక్ట్ అన్నారు. ఇలాంటి వారిపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయకుండా సీఐ జపం చేస్తున్నారన్నారు. పల్లె సాక్షి రిపోర్టర్ పై దాడి చేసిన జెసిబి యజమాని కన్నప్పపై కేసు నమోదు చేసి... వెంటనే రిమాండ్ కు పంపాలన్నారు. అక్రమాలకు వెలికి తీస్తే విలేకరులపై దాడులు చేయడం పిరికిపంద చర్య అన్నారు. అలాగే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు ప్రత్యేక చట్టం అమలు చేయాలని అని డిమాండ్ చేశారు. అదికారుల నిర్లక్ష్యం వల్లే రిపోర్టర్ పై దాడి జరిగిందన్నారు. కేవలం దళిత రిపోర్టర్ అనే భావంతోనే దాడికి పాల్పడ్డారు అన్నారు. గాయపడిన రిపోర్టర్ భీమలింగడు కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ కె విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే పత్తికొండ మండల అధ్యక్షుడు మధు, హనుమంతు, జాబ్ మండల అధ్యక్షుడు చిన్న, ప్రధాన కార్యదర్శి ధనంజయి గౌడు, గౌరవ్యక్షులు రంగన్న, లక్ష్మినారాయణ శెట్టి, సభ్యులు బజారి, కృష్ణ, ఆనంద్, శ్రీకాంత్, జై భీమ్ ఆర్గనైజేషన్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదిన వేడుకలు



సత్యవేడు ఏప్రిల్ 7: తిరుపతి జిల్లా సత్యవేడులో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు పలువురు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి మండల నాయకుడు మురళి( చికెన్ చిన్న) జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా టిడిపి మాజీ మండల అధ్యక్షులు పరమశివం,ఎంపీటీసీ బాలసుందరం రెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో పార్టీ నాయకుడు పరమశివంతో కలసి పార్టీ శ్రేణుల మధ్య టిడిపి మండల నాయకుడు మురళి( చికెన్ చిన్న) కట్ చేసి పుర ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పరమశివం మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ప్రజాసేవ పరమావధిగా ముందుకు వెళ్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే ఆదిమూలంమే అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసెంబ్లీలో సమస్యలను ఎమ్మెల్యే లేవనెత్తుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇంకా భవిష్యత్తులో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ముందుకు సాగడానికి భగవంతుని ఆశీస్సులు ఎమ్మెల్యేపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తదనంతరం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నారాయణ, శివానందం,శశిమోహన్ నాయుడు,ప్రదీప్,జడేరిబాబు, ప్రభాకర్ రెడ్డి,వెంకటేష్ ఆచారి,సురేంద్ర రెడ్డి,బిజెపి మోహన్ బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో శ్రీ సుంకులా పరమేశ్వరి, వాల్మీకి విగ్రహాల ప్రతిష్ఠ





తుగ్గలి :- మండలకేంద్రమైన తుగ్గలి గ్రామంలో సోమవారం శ్రీ సుంకులాపరమేశ్వరి దేవి అమ్మవారి , వాల్మీకి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం ను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. గ్రామపెద్దలు దళిత వాడలోని శ్రీ సుంకులాపరమేశ్వరి దేవి అమ్మవారి ఆలయాన్ని జీర్ణోద్ధారణ చేసి నూతన విగ్రహ ప్రతిష్ఠ కు, వాల్మీకి సంఘం వారు వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ కి శ్రీకారం చుట్టారు. అర్చకులు సోమవారం వేకువ ఝామున నూతనంగా నిర్మించిన ఆలయాన్ని, వాల్మీకి మండపం ను సంప్రోక్షణ చేసి కళశ పూజ చేశారు. శ్రీ సుంకులాపరమేశ్వరి దేవి అమ్మవారి విగ్రహానికి, వాల్మీకి విగ్రహానికి పంచాంభృత అభిషేకాదులు నిర్వహించారు. పలువురు దంపతులచే హెూమం చేయించారు. అనంతరం శుభ ముహుర్తాన యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ చేశారు. పూర్ణాహుతి గావించి మహామంగళహారతి ఇచ్చి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు శ్రీ సుంకులాపరమేశ్వరి దేవి అమ్మవారి కి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామానికి చెందిన పలువురు మహిళలు వారి ఆడపడుచులకి ఒడి బియ్యం పోసి శ్రీ సుంకులాపరమేశ్వరి దేవి అమ్మవారి ఆలయానికి, వాల్మీకి మండపం కి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి, ఆశీర్వాదం చేశారు. పలువురు దాతల సహాయంతో భక్తులకు అన్న ప్రసాదం వితరణ గావించారు.




## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం





అనంతపురం జిల్లా :ఉరవకొండ మండల బూదగవి గ్రామంలో వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి నూతన రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది ఉదయం స్వామి వారి ఉత్సవ మూర్తులను నూతన రథోత్సవం పై ప్రతిష్ఠ కళసారోహణ చేశారు ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు కాంతారావు. గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## వేసవి ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. (జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా)







నంద్యాల, : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, జిల్లా ఇన్చార్జి వైద్య విధాన పరిషత్ కో-ఆర్డినేటర్ డాక్టర్ లలిత, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, డిఎఫ్ఓ సమ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి కాలంలో తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలని, సాధ్యమైనంత వరకు ఎండ వేళల్లో అనగా ఉ.10 నుండి సా.4 గం.ల నాలుగు వరకు ఇంటిపట్టున ఉండాలని, తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా రుమాలు వంటివి తీసుకువెళ్లాలని ఇంటి నుంచి బయటకు వెళ్ళేటప్పుడు ఒక గ్లాసు మంచినీరు త్రాగాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లటి నిమ్మరసం లేదా కొబ్బరినీరు లేదా చల్లటి నీరు త్రాగాలని, ఎక్కువగా ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ కలిపిన నీటిని మరియు ఓఆర్ఎస్ ద్రావణన్ని తాగాలని, మంచినీరు ఎక్కువసార్లు రోజుల్లో కనీసం 15 గ్లాసులు నీరు తాగాలని, వడదెబ్బ సమస్యలు ఏర్పడినచో దగ్గర్లో ఉన్న వైద్యులను వెంటనే సంప్రదించి ప్రాథమిక చికిత్స చేసి ప్రాణాపాయం లేకుండా కాపాడుకోవచ్చునని వివరించారు. అదే విధంగా వేసవి కాలంలో చేయకూడదని పనులు కూడా పూర్తిగా తెలుసుకోవాలని అందులో ముఖ్యంగా నలుపు రంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదని, ఎండ తీవ్రత, వేడి గాలులు ఉన్న సమయంలో చిన్నపిల్లలు ఆటలు ఆడుకోరాదని, మాంసాహారాన్ని, మద్యపానాన్ని మానేయాలని, వడదెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవకూడదని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే తీపి మరియు తేనపదార్థము తీసుకోకూడదని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కరపత్రాలను, ?బ్యానర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## ఘనంగా బండలాగుడు పోటీలు







క్రిష్ణగిరి మండలం : మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో శ్రీరామనవమి పండగ సందర్భంగా ఘనంగా బండ లాగుడు పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా మొదటి బహుమతి విజేత లాయరి చిన్న గిడ్డయ్య 200350 అడుగుల దూరాన్ని లాగి 5వేల 1016 గెలుపొందారు రెండో బహుమతి విజేతగా సంగటి మహేష్ 22 వందల అడుగుల దూరాన్ని లాగి 2516 గెలుపొందారు మూడో బహుమతిగా లాయర్ పెద్ద గిడ్డయ్య 2000 200 అడుగుల దూరాన్ని అడుగుల దూరాన్ని లాగే మూడో బహుమతిగా గెలుపొందారు నాలుగో బహుమతిగా లాయర్ సుధాకర్ ఎద్దుల జత 2000 ఒక వంద అడుగుల దూరాన్ని లాగే నాలుగో బహుమతిగా గెలుపొందారు ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు దాతలు బహుమానాలు అందజేశారు

## కురుకుంద గ్రామ సమీపంలో గాలివాన బీభత్సం. (గాలి వాన బీభత్సానికి మామిడి తోటలో మామిడికాయలు రాలి చెట్లు వంగుట.)



ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోనీ ఉరుకుంద గ్రామ సమీపములో మామిడి తోటలో గాలివాన బీభత్సంసృష్టించింది. గాలివానకు మామిడికాయలు నేలకొరిగిన చెట్లు కోతకు వచ్చిన సమీపంలో నేలకు రాలడంతో తోట రైతు మిట్ట కందాల మహాబత్తుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు మూడు లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు ఈ యొక్క నష్టాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తోట రైతు మహాబతుల్లా వేడు కుంటున్నాడు.

## షీల్డు కొటేషన్ల కోసం ఆహ్వానం :- ఈఓ రెబ్బా వీరయ్య



: మద్దికేర :- మద్దికేర మండలం పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి దేవస్థానం గల పడితరము స్టోర్ కి అవసరమైన , పత్రికలు ప్రింటింగ్ కి చేయుటకు షీల్డు కొటేషన్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహనాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పూజా సరుకులు, నివేదన సరుకులు, ఆహ్వాన పత్రికలు, గోడ పత్రికలు, రసీదు పుస్తకాలు, ఫ్లెక్సీ బోర్డులు మొదలగునవి సరఫరా చేయుటకు షీల్డు కొటేషన్లను కోరుతున్నామన్నారు. ఆసక్తి గలవారు షీల్డు కొటేషన్లను ఈ నెల తొమ్మిదో తేది సాయంత్రం ఐదు గంటలలోపు ఆలయ ఆవరణలోని కార్యనిర్వాహనాధికారి కార్యాలయం లో అందివ్వాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం కార్యనిర్వాహనాధికారి కార్యాలయం సిబ్బంది ని సంప్రదించాలని ఆయన తెలిపారు.

### బహుజన సమాజ్ పార్టీ

## బీసీల సమరభేరి పోస్టర్ విడుదల



ఆలూరు : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని బీసీల సమరభేరి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశం ఏమిటంటే భారతదేశంలో బీసీలకు కులగణన చేసి వారి జనాభా ప్రకారం ఇవ్వవలసినటువంటి 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తు ఆంధ్రప్రదేశ్లో 26 జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు కర్నూలు జిల్లా అధ్యక్షులు జయరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీలకు భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఏ పార్టీ కూడా రిజర్వేషన్ ఇవ్వాలని సుముఖంగా లేవు ఎప్పుడైతే బహుజన సమాజ్ పార్టీ ఏర్పడిందో అప్పటి బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడైన కాన్సిరాం పార్లమెంటు ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి రిజర్వేషన్ 27% వచ్చిందని బీసీలు గుర్తించుకోవాలి. దీనికి ఆహా రాత్రులు కృషి చేసినటువంటి మహనీయుడు ఇప్పుడున్న బిజెపి పార్టీగానీ, కాంగ్రెస్ పార్టీ గాని, ఇతర రాష్ట్రాల పార్టీలైన ఏ పార్టీ కూడా బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేయలేదన్నారు. అయితే బహుజన సమాజ్ పార్టీ మాత్రం తప్పకుండా జనాభా ప్రకారం బీసీలకు ఇవ్వవలసినటువంటి రిజర్వేషన్ ఉద్యోగాలలోనే కాకుండా చట్టసభల్లో కూడా వారికి రావలసినటువంటి ఎంపీ సీట్లు, ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం కర్నూల్ జిల్లాలోనే కలెక్టర్ ఆఫీస్ ముందు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి బీసీ సామాజిక వర్గం నుండి ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరుకున్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆలూరు నియోజకవర్గం అధ్యక్షులు రామలింగయ్య మాట్లాడుతూ మతం పేరుతో, కులం పేరుతో విడుగొడుతున్నటువంటి ఈ మనవాద పార్టీలైన కాంగ్రెస్ పార్టీని, బిజెపి పార్టీని, టిడిపి పార్టీని, జనసేన పార్టీని, వైసిపి పార్టీని వీడి బహుజన సమాజ్ పార్టీలో చేరి మీకు చట్టసభల్లో రావలసినటువంటి ఎంపీ సీట్లు, ఎమ్మెల్యే సీట్లు దక్కించుకోవాలంటే తప్పకుండా ఈనెల 11వ తేదీ జరిగే బీసీల సమరభేరిలో బీసీ సామాజిక వర్గ ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు శాంతన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న, జిల్లా నాయకులు నాగేశ్ , ఆలూరు నియోజకవర్గం మాజీ అధ్యక్షు డు తిప్పన్నగారు, రవి చంద్ర , రామాంజనేయులు , తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాములవారి కల్యాణం లో అపచారం చేసినందుకు నన్ను క్షమించండి ఎమ్మెల్యే విరుపాక్షి



ఆలూరు ం : శ్రీరామనవి మిసందర్భంగా ఎమ్మెల్యే సొంత గ్రామమైన చిప్పగిరి లో శ్రీ రామనవిమి సందర్భంగా సీత రాములవారి కళ్యాణమహోత్సవం లో భక్తుడుగా పాల్గొన్నారు. కళ్యాణం జరుగుతున్న సందర్భంలో సీతమ్మ వారికి వేద బ్రాహ్మణుడు నాతో తాళిని మెడలో వేయించాడు.నాకు తెలియకుండా జరిగిన ఘటన తప్పు జరిగినందుకు హిందు సంఘాలు నన్ను క్షమించండి.నేను తెలిసి చేసిన తప్పు కాదు బ్రాహ్మణుడు అంత మంది లో మీరు మెడలో వేయండి అనిచెప్పడం తో అమ్మ వారి మెడలో వేయడం జరిగింది.దీని కొందరు స్వార్థ రాజకీయాలకు వాడుకుంటున్నారు. నేను ఒక హిందు గా, హిందు సాంప్రదాయాని అపచారం చేసినందుకు నన్ను మనస్ఫూర్తిగా క్షమిస్తారని కోరుకుంటు న్నాను.

## చిన్న పాండూరు లో ఘనంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదిన వేడుకలు



వరదయ్యపాలెం ఏప్రిల్ 7: వరదయ్యపాలెం మండలం చిన్న పాండూరు లో స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జన్మదిన పురస్కరించుకొని జనసేన మండల ఉపాధ్యక్షుడు తులసి రామ్ దేవళ్ళ, ఆధ్వర్యంలో చిన్న పాండూరు నాగలాపురం కోడలి వద్ద ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ నేపథ్యంలో ఓటమి నాయకులు అందరూ కలిసి కేక్ కట్ చేసి పుర ప్రజలకు పంచి పెట్టారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గత మూడు దశాబ్దాలుగా ప్రజాసేవ పరమ వాదిగా ముందుకు వెళుతున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలమే అన్నారు, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశల శ్రమిస్తూ అసెంబ్లీలో సమస్యలను ఎమ్మెల్యే లేవనెత్తుతున్న విషయాన్ని గుర్తు చేశారు , ఇంకా భవిష్యత్తులో ఎమ్మెల్యే ఆయురారోగ్యములను అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని భగవంతుని ఆశీస్సులు ఎమ్మెల్యే పై ఎల్లవేళల ఉండాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నాణ్యత లేని గుడ్లు ఏజెన్సీని ఎత్తివేయాలి:

### ఆర్ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేష్

### ఎస్ ఎస్ ఎ రాష్ట్ర అధ్యక్షుడు శివప్రసాద్ గౌడ్.



కర్నూలు :నాణ్యత లేని గుడ్లు ఏజెన్సీని ఎత్తివేయాలి అని జిల్లా స్పందనలో కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్జిల్లా కార్యదర్శి మహేష్ ,సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ శివప్రసాద్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు మట్లాడుతూ జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి విద్యార్థులకు నాణ్యత గల గుడ్లు సరఫరా చేయాలి అని పటిష్టం చేసింది. కానీ గుడ్ల ఏజెన్సీలు సరఫరా చేసే గుడ్లలో నాణ్యత లేని పరిమాణం లేని చిన్న,చిన్న గుడ్లు, పాడైపోయినటువంటి గుడ్లు,పగిలినటువంటి గుడ్లకు కూడా అధికారులను మభ్యపెట్టి బిల్లులు పెట్టుకొని ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న గుడ్ల ఏజెన్సీనీ తీసివేయాలని అన్నారు. కావున వీరి పైన విచారణ జరిపించి. అవినీతి కాబడినటువంటి నిధులను రికవరీ చేసి ఆ ఏజెన్సీ ని రద్దు చేయాలని, లేదు అంటే పెద్ద ఎత్తున దశలవారీగా కార్యక్రమాలు చేపడుతమని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో సురేష్,వినోద్,నరేష్ పాల్గొన్నారు.



# జగన్ని రాకుండా ఆపే దమ్ము ధైర్యం రెండూ ఉన్నాయి

మాలో ఉన్నది టీడీపీ, చంద్రబాబు, పరిటాల బ్లడ్

ఎక్కిన హెలికాప్టర్ ను దిగకుండా తిరిగి పంపే శక్తి ఉంది

కానీ మాకు చంద్రబాబు ఇలాంటి సంస్కృతి నేర్పలేదు

రెచ్చగొట్టకుండా బాధిత కుటుంబానికి సాయం చేసి వెళ్లు

జగన్ పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఘాటు వ్యాఖ్యలు





అనంతపురం : మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డిని పాపిరెడ్డిపల్లికి రాకుండా అడ్డుకునే దమ్ము, ధైర్యం రెండు ఉన్నాయని.. మాలో ఉన్నది టిడిపి, చంద్రబాబు, పరిటాల బ్లడ్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ మంగళవారం పాపిరెడ్డిపల్లికి రానున్న నేపథ్యంలో రామగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. జగన్ పర్యటనపై నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు జగన్ రెడ్డి కుటుంబం అడ్డుకుందని... ఆయన వాహనాలన్నింటినీ తనిఖీ చేసి.. కేవలం మూడు వాహనాల్లోనే కోర్టు వరకు అనుమతించారని గుర్తు చేశారు. మరి అలాంటప్పుడు జగన్ రెడ్డి రామగిరి మండలానికి వస్తే అడ్డుకోవాల్సిందేనని నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే దీనిని పరిటాల సునీత వారించారు. జగన్ రెడ్డిని ఎక్కిన హెలికాప్టర్ దిగకుండా వెనక్కి పంపే శక్తి మన వద్ద ఉందని.. అయితే మన నాయకుడు చంద్రబాబు అలాంటి సంస్కారం నేర్పలేదన్నారు. ఒక చావుని రాజకీయం చేసేందుకు జగన్ రెడ్డి వస్తున్నాడని... ఇదే అందరికీ అభ్యంతరమని అన్నారు. పాపిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిందని.. కానీ దీనిని పరిటాల కుటుంబం పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. లింగమయ్య గతంలో తెలుగుదేశం పార్టీలో ఉండే వారని.. వారి పిల్లలకు మన వల్లనే ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. ఆయన మరణం తర్వాత ప్రకాష్ రెడ్డి, జగన్ రెడ్డి బాధపడలేదని.. అందరికన్నా ఎక్కువ బాధపడింది మేమేనని సునీత అన్నారు. కానీ అనుకోకుండా జరిగిన సంఘటనను ఫ్యాక్షన్ హత్యగా సృష్టించి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ప్రకాష్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వాల్మీకులను కురుబలను పక్కనపెట్టి.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రం వాళ్లని గొడవలకు బలి చేస్తుంటారని విమర్శలు చేశారు. ప్రకాష్ రెడ్డికి ఇక్కడికి వచ్చే ధైర్యం లేక జగన్ రెడ్డిని తీసుకొస్తున్నారని అన్నారు. అసలు ఈ ఘటన ఎలా జరిగిందన్నది వాస్తవాలు తెలుసుకోకుండా.. ఒక మాజీ ముఖ్యమంత్రి ఇలా ప్రకాష్ రెడ్డి మాటలు విని రావడం సరైనది కాదన్నారు. వాస్తవంగా మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ప్రకాష్ రెడ్డిల మధ్య పోరు నడుస్తోందని... వారిద్దరే ఇక్కడికి జగన్ ను తీసుకొచ్చేందుకు పోటీ పడ్డారని అన్నారు. జగన్ పాపిరెడ్డిపల్లికి వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి.. ఏదైనా సాయం చేసి పోవాలి కానీ.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి ఇక్కడ ప్రజల మధ్య చిచ్చు పెట్టవద్దని సూచించారు. బీసీల మీద అంత ప్రేమ ఉంటే జగన్ రెడ్డి రాప్తాడు ఇన్చార్జిగా ఒక బీసీకి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. జగన్ కు దమ్ము ధైర్యం ఉంటే మంగళవారం ఈ ప్రకటన చేయాలన్నారు. జగన్ రెడ్డిని రాకుండా అడ్డుకుంటున్నారని ప్రకాష్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని.. దీనివలన లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ని అడ్డుకోవాలన్న ఉద్దేశ్యం మాకు లేదని.. అలా చేయాలనుకుంటే మమ్మల్ని ఎవరు ఆపలేరన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుంటారని.. అలాంటి విని ఎవరు సంయమనం కోల్పోవద్దన్నారు. జగన్ రెడ్డి వచ్చాక బాధిత కుటుంబాన్ని ఏ మేరకు ఆదుకుంటారో... ఇక్కడ బీసీలపై ఎంత ప్రేమ చూపిస్తారో తాము కూడా చూస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు. కార్యకర్తలు మాత్రం ఎవరు సంయమనం కోల్పోకుండా.. ఈ పర్యటనను పట్టించుకోవద్దని ఆమె సూచించారు.

# తల్లి చెల్లికి న్యాయం చేయనివాడు...కార్యకర్తలకు ఏం న్యాయం చేస్తాడు

వైసీపీ అధినేత జగన్ రెడ్డిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫైర్

మిమ్మల్ని అడ్డుకోవాలంటే మాకు పెద్ద పని కాదు..

అది మా సంస్కృతి కాదు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్లు ఇస్తామన్న దగ్గుపాటి



అనంతపురం అర్బన్ : తల్లికి చెల్లికి న్యాయం చేయనివాడు.. కార్యకర్తలకు ఏం న్యాయం చేస్తాడని వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డిని ఉద్దేశించి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 18 మందికి 20 లక్షల వరకు ఈ సాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత పది నెలల కాలంలో అర్బన్ నియోజకవర్గానికి కోటి రూపాయల వరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు అందిన సాయంలో 50శాతం వరకు మైనార్టీలు ఉన్నారన్నారు. పేదలకు నేరుగా సాయమందిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఒక్క ఇళ్లు కూడా నిర్మించకుండా బిల్లులు చేసుకుని సొమ్ము చేసుకున్నారని విమర్శలు చేశారు. ప్రస్తుతం పదివేల పైగా ఇల్లు నిర్మిస్తున్నామని..త్వరలోనే అవి లబ్ధిదారులకు అందుతాయన్నారు. టిడ్కో ఇళ్లు 2019 వరకు ఎంతవరకు పనులు జరిగాయో నేటికీ అదే పరిస్థితి ఉందన్నారు. రంగులు వేసి డబ్బులు కాజేసారన్నారు. ప్రస్తుతం టిడ్కో ఇళ్లు కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా తెలుగుదేశం ప్రభుత్వం నుంచి సాయం అందిస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు..

### జగన్ పర్యటనపై విరుచకపడ్డ ఎమ్మెల్యే దగ్గుపాటి

పాపిరెడ్డి పల్లిలో క్షణికావేశంలో జరిగిన సంఘటనను.. రాజకీయ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ అధ్యక్షుడు జగన్ పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఆ కుటుంబాన్ని పరామర్శించే ముందు జగన్ రెడ్డి ముందు తన తల్లికి చెల్లికి న్యాయం చేయాలని సూచించారు. మీ బాబాయిని హత్య చేయించి ఆత్మహత్యగా చిత్రీకరించారని..మీ చెల్లెలు న్యాయం కోసం పోరాడుతోందని.. ముందు ఆమెకి న్యాయం చేయాలని సూచించారు. మిమ్మల్ని అడ్డుకోవాలంటే మాకు పెద్ద పని కాదని.. ఈ మాట ఎమ్మెల్యే పరిటాల సునీత ఇప్పటికే చెప్పారన్నారు. కానీ ఆ సంస్కృతి మాది కాదన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా వచ్చి లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించుకోవాలన్నారు. గతంలో తోపుదుర్తి మహేశ్వర్ రెడ్డి అనే వైసిపి కార్యకర్తను రైల్వే పట్టాలపై వేసి చంపారని...మరి ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. మీ ప్రభుత్వ హయాంలో అనేక మందిని హత్య చేశారని... వారిని ఎందుకు పరామర్శించలేదో కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. హత్య రాజకీయాలు చేయడం మొదటి నుంచి జగన్ రెడ్డి అలవాటని దగ్గుపాటి ఫైరయ్యారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, పరమేశ్వర్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టీడీపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటీ రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సైపుద్దిన్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కుచి హరి, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి తలవాయి వెంకటనారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిఎన్టియుసి రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి మోహన్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు డాక్టర్ హరి, శ్రీనివాస్ గౌడ్, హేమంత్, వేలూరి మారుతి నాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఏర్పాట్లు



కడప : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవం పండుగ వాతావరణంలో భక్తులందరూ వీక్షించేలా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఒంటిమిట్ట లోని పరిపాలనా జరిగిన సమీక్షాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర విభజన అయ్యాక రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి ఒంటిమిట్ట ఏకశిలానగరాన్ని 2015లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టిటిడిలో విలీనం చేశారని, అప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టిటిడి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని గుర్తు చేశారు. 2019లో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచనలతో తొలిసారి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. నారా చంద్ర బాబు నాయుడు ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపించాలని, అన్నమయ్య నివసించిన ప్రాంతం కనుక ఇక్కడే టీటీడీ ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులు భావించారని గుర్తు చేశారు.ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని నిర్ణయించారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ పండుగకు ముత్యాల తలంబ్రాలు సమర్పించదానికి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు వస్తున్నారని వెల్లడించారు.ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు విశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్టుగా టిటిడి , జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను కోరారు. సీఎం వచ్చి వెళ్లేంత వరకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైవే సెక్టార్ లలో తిరుపతి, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల నుండి అంబులెన్స్ లను అదనంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### సీసీ కెమెరాలు , డ్రోన్ కెమెరాలు పెంచాలని, వేసవి నేపథ్యంలో

ఫైర్ సర్వీస్ మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులు వెలుపలికి సులువుగా వచ్చేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని, పార్కింగ్ కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.ఒంటిమిట్ట ఆలయాన్ని ఒక గొప్ప పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి మరియు కడప జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీమతి ఎస్. సవిత మాట్లాడుతూ, అందరూ కలిసి కట్టుగా సమిష్టిగా పనిచేసి శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కల్యాణ వేదిక ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో కల్యాణ వేదిక వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మంత్రులు సూచించారు. గ్యాలరీల్లో భక్తులకు కల్పించాల్సిన వసతులు ఇతర ఏర్పాట్లపై జిల్లా అధికారులతో చర్చించారు. కడప జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పటిష్ట బందోబస్తు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా, వాహనాల పార్కింగ్, భక్తుల అవసరాలకు తగినన్ని ఆర్ టిసి బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కళ్యాణ వేదిక వద్ద బారికేడ్లు, అన్న ప్రసాదము కౌంటర్లు, లైటింగ్, వైద్యశిబిరాలు, మరుగుదొడ్లు, అదనపు పారిశుద్ధ్య సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. సమీక్షకు ముందు కల్యాణోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులకు జిల్లా కలెక్టర్, టిటిడి జేఈవో, జిల్లా ఎస్పీ, టిటిడి సివిఎస్వో లు నివేదించారు. అంతకుముందు కల్యాణ ప్రాంగణం వద్ద భక్తుల కోసం చేపడుతున్న ఏర్పాట్లను రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, ఎం. రామ్ ప్రసాద్ రెడ్డి, శ్రీమతి ఎస్. సవిత జిల్లా కలెక్టర్ సి. శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం, సివిఎస్వో హర్షవర్ధన్ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ సర్వశ్రీ అదితి సింగ్ తదితర ఉన్నతాధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు.ముందుగా రాష్ట్ర మంత్రులు శ్రీ కోదండరామ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రులకు టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభం స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ మండపంలో జేఈవో మంత్రులకు శేష వస్త్రం కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు.ఈ సమావేశంలో టిటిడి సీఈ సత్యనారాయణ, ఆర్డీవో జాన్ ఎర్విన్, జిల్లా రెవిన్యూ, పోలీసు, హెల్త్, మెడికల్, తదితర పలువురు జిల్లా, టిటిడి అధికారులు పాల్గొన్నారు

# సెలబ్రిటీలు తాగే నీటిని సామాన్యులకు అందుబాటులోకి తెచ్చారు

ప్యూర్ జల్ అల్కలైన్ వాటర్ సొల్యూషన్స్

ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

నగరంలోని మాసినేని గ్రాండ్ లో ఘనంగా కార్యక్రమం

లీటర్ 20రూపాయలకు విక్రయించడం హర్షించదగ్గ విషయం

ఈ నీటిని ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రమోట్ చేస్తానన్న దగ్గుపాటి



అనంతపురం అర్బన్ : సెలబ్రిటీలు తాగే నీటిని సామాన్యులకు తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకొచ్చారని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో ప్యూర్ జెల్ ఆల్కలైన్ వాటర్ ప్లాంట్, ప్యూరిఫైయర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతపురం నగరానికి చెందిన బాలాజీ ఎంటర్ప్రైజెస్ అధినేత వేణుగోపాల్ ఆల్కలైన్ వాటర్, వాటర్ సొల్యూషన్స్ ను ప్రారంభించారు. నగరంలోని హోటల్ మాసినేని గ్రాండ్ లో లాంఛనంగా సొల్యూషన్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ప్యూర్ జల్ కంపెనీకి సంబంధించిన ప్యూరిఫైయర్స్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్కలైన్ వాటర్ అంటే గతంలో సెలబ్రిటీలు మాత్రమే తాగే వారని..సినీ నటులు, ప్రముఖ రాజకీయ నాయకులు, క్రికెటర్లు వంటి వారు మాత్రమే ఉపయోగించవారన్నారు. ఈ నీరు మార్కెట్లో అధిక ధర ఉండేదన్నారు. కానీ ఇలాంటి నీటిని అనంతపురం నగరంలో కేవలం 20 రూపాయలకు మాత్రమే విక్రయించే విధంగా ప్యూర్ జల్ కంపెనీ ప్రతినిధులు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్యూరిఫైయర్స్ గతంలో అధిక ధరలు ఉండేవని, ఇప్పుడు సామాన్యులకు అందుబాటు ధరలలో ఉండడం విశేషం అన్నారు. ఈ నీటిని ప్రభుత్వ కార్యక్రమాల్లో వినియోగించే విధంగా ప్రమోట్ చేస్తానని.. ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. బాలాజీ ఎంటర్ప్రైజెస్ అధినేత వేణుగోపాల్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ జెల్ సీఈవో ఖాజా హుస్సేన్, జిజిహెచ్ సర్జన్ రామస్వామి నాయక్, పావని హాస్పిటల్స్ అధినేత గుప్తా రవీంద్ర, మాజీ సైనిక సంఘం అధ్యక్షుడు వికె రంగారెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకుడు జగదీష్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, డైరెక్టర్ కడియాల కొండన్న, టిడిపి నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, టిడిపి నాయకులు వడ్డే వెంకటేష్, బండి కాశీ విశ్వనాథ్, ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీడిపల్లి గుట్ట పైన ఉన్న పాఠశాలను విజిట్ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి : మున్సిపాలిటీ పరిధిలోని బీడిపల్లి గుట్ట పైన ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించారు.విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా హాజరయ్యేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ మంచి ఫలితాలు వచ్చేలా బోధన ఉండాలని తెలిపారు.అనంతరం పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై అక్కడ ఉన్న ప్రధాన ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్న నా దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఫిరోజ్ బేగం, ప్రభుత్వ వైద్యులు ,పట్టణ టిడిపి కన్వీనర్ రామాంజనేయులు అంబులెన్స్ రమేష్ సామకోటి ఆదినారాయణ ,ఉమాపతి యాదవ్ ,శుభచంద్ర, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ని రాకుండా ఆపే దమ్ము ధైర్యం రెండూ ఉన్నాయి

మాలో ఉన్నది టీడీపీ, చంద్రబాబు, పరిటాల బ్లడ్

ఎక్కిన హెలికాప్టర్ ను దిగకుండా తిరిగి పంపే శక్తి ఉంది

కానీ మాకు చంద్రబాబు ఇలాంటి సంస్కృతి నేర్పలేదు

రెచ్చగొట్టకుండా బాధిత కుటుంబానికి సాయం చేసి వెళ్లు

జగన్ పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఘాటు వ్యాఖ్యలు





అనంతపురం : మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డిని పాపిరెడ్డిపల్లికి రాకుండా అడ్డుకునే దమ్ము, ధైర్యం రెండు ఉన్నాయని.. మాలో ఉన్నది టిడిపి, చంద్రబాబు, పరిటాల బ్లడ్ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ మంగళవారం పాపిరెడ్డిపల్లికి రానున్న నేపథ్యంలో రామగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. జగన్ పర్యటనపై నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు జగన్ రెడ్డి కుటుంబం అడ్డుకుందని... ఆయన వాహనాలన్నింటినీ తనిఖీ చేసి.. కేవలం మూడు వాహనాల్లోనే కోర్టు వరకు అనుమతించారని గుర్తు చేశారు. మరి అలాంటప్పుడు జగన్ రెడ్డి రామగిరి మండలానికి వస్తే అడ్డుకోవాల్సిందేనని నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే దీనిని పరిటాల సునీత వారించారు. జగన్ రెడ్డిని ఎక్కిన హెలికాప్టర్ దిగకుండా వెనక్కి పంపే శక్తి మన వద్ద ఉందని.. అయితే మన నాయకుడు చంద్రబాబు అలాంటి సంస్కారం నేర్పలేదన్నారు. ఒక చావుని రాజకీయం చేసేందుకు జగన్ రెడ్డి వస్తున్నాడని... ఇదే అందరికీ అభ్యంతరమని అన్నారు. పాపిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిందని.. కానీ దీనిని పరిటాల కుటుంబం పై నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. లింగమయ్య గతంలో తెలుగుదేశం పార్టీలో ఉండే వారని.. వారి పిల్లలకు మన వల్లనే ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. ఆయన మరణం తర్వాత ప్రకాష్ రెడ్డి, జగన్ రెడ్డి బాధపడలేదని.. అందరికన్నా ఎక్కువ బాధపడింది మేమేనని సునీత అన్నారు. కానీ అనుకోకుండా జరిగిన సంఘటనను ఫ్యాక్షన్ హత్యగా సృష్టించి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ప్రకాష్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వాల్మీకులను కురుబలను పక్కనపెట్టి.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రం వాళ్లని గొడవలకు బలి చేస్తుంటారని విమర్శలు చేశారు. ప్రకాష్ రెడ్డికి ఇక్కడికి వచ్చే ధైర్యం లేక జగన్ రెడ్డిని తీసుకొస్తున్నారని అన్నారు. అసలు ఈ ఘటన ఎలా జరిగిందన్నది వాస్తవాలు తెలుసుకోకుండా.. ఒక మాజీ ముఖ్యమంత్రి ఇలా ప్రకాష్ రెడ్డి మాటలు విని రావడం సరైనది కాదన్నారు. వాస్తవంగా మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, ప్రకాష్ రెడ్డిల మధ్య పోరు నడుస్తోందని... వారిద్దరే ఇక్కడికి జగన్ ను తీసుకొచ్చేందుకు పోటీ పడ్డారని అన్నారు. జగన్ పాపిరెడ్డిపల్లికి వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి.. ఏదైనా సాయం చేసి పోవాలి కానీ.. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి ఇక్కడ ప్రజల మధ్య చిచ్చు పెట్టవద్దని సూచించారు. బీసీల మీద అంత ప్రేమ ఉంటే జగన్ రెడ్డి రాప్తాడు ఇన్చార్జిగా ఒక బీసీకి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. జగన్ కు దమ్ము ధైర్యం ఉంటే మంగళవారం ఈ ప్రకటన చేయాలన్నారు. జగన్ రెడ్డిని రాకుండా అడ్డుకుంటున్నారని ప్రకాష్ రెడ్డి ప్రచారం చేస్తున్నారని.. దీనివలన లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ని అడ్డుకోవాలన్న ఉద్దేశ్యం మాకు లేదని.. అలా చేయాలనుకుంటే మమ్మల్ని ఎవరు ఆపలేరన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుంటారని.. అలాంటి విని ఎవరు సంయమనం కోల్పోవద్దన్నారు. జగన్ రెడ్డి వచ్చాక బాధిత కుటుంబాన్ని ఏ మేరకు ఆదుకుంటారో... ఇక్కడ బీసీలపై ఎంత ప్రేమ చూపిస్తారో తాము కూడా చూస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు. కార్యకర్తలు మాత్రం ఎవరు సంయమనం కోల్పోకుండా.. ఈ పర్యటనను పట్టించుకోవద్దని ఆమె సూచించారు.

# పండుగలా తెదేపా సభ్యత్వ కార్డుల పంపిణీ.

-రికార్డు స్థాయిలో 65 వేల సభ్యత్వాలు నమోదు.

-ప్రజలు చంద్రబాబు నాయుడు నాయకత్వంపై విశ్వాసం.

-మండల, పట్టణ, గ్రామ, వార్డు స్థాయిలో నాయకులందరూ సభ్యత్వానికి ఎనలేని కృషి.

-సభ్యత్వమున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం.

-తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి కమతం కాటిమయ్య.



ధర్మవరం : రాష్ట్ర పార్టీ పంపిన తెలుగుదేశంపార్టీ సభ్యత కార్డులను, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులు, బూతుల వారిగా నియోజకవర్గంలో గల నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య మాట్లాడుతూ..... గతంలో ఎన్నడూ లేనివిధంగా ధర్మవరం నియోజకవర్గంలో రికార్డ్ స్థాయిలో 65 వేల సభ్యత్వాలు నమోదు చేపట్టడం జరిగిందని, ప్రజలు చంద్రబాబు నాయుడు, నాయకత్వంపై విశ్వాసం ఉంచి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల,పట్టణ,గ్రామ, వార్డు స్థాయిలో గల నాయకులందరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీని పండుగ వాతావరణంలో ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలని ఆయన కోరారు. పార్టీ సభ్యత నమోదు తీసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లి చెల్లికి న్యాయం చేయనివాడు...కార్యకర్తలకు ఏం న్యాయం చేస్తాడు

వైసీపీ అధినేత జగన్ రెడ్డిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫైర్

మిమ్మల్ని అడ్డుకోవాలంటే మాకు పెద్ద పని కాదు..

అది మా సంస్కృతి కాదు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్లు ఇస్తామన్న దగ్గుపాటి



అనంతపురం అర్బన్ : తల్లికి చెల్లికి న్యాయం చేయనివాడు.. కార్యకర్తలకు ఏం న్యాయం చేస్తాడని వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డిని ఉద్దేశించి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 18 మందికి 20 లక్షల వరకు ఈ సాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత పది నెలల కాలంలో అర్బన్ నియోజకవర్గానికి కోటి రూపాయల వరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు అందిన సాయంలో 50శాతం వరకు మైనార్టీలు ఉన్నారన్నారు. పేదలకు నేరుగా సాయమందిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించకుండా బిల్లులు చేసుకుని సొమ్ము చేసుకున్నారని విమర్శలు చేశారు. ప్రస్తుతం పదివేల పైగా ఇల్లు నిర్మిస్తున్నామని..త్వరలోనే అవి లబ్దిదారులకు అందుతాయన్నారు. టిడ్కో ఇళ్ల 2019 వరకు ఎంతవరకు పనులు జరిగాయో నేటికీ అదే పరిస్థితి ఉందన్నారు. రంగులు వేసి డబ్బులు కాజేసారన్నారు. ప్రస్తుతం టిడ్కో ఇళ్లు కూడా పూర్తి చేసి లబ్దిదారులకు అందజేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా తెలుగుదేశం ప్రభుత్వం నుంచి సాయం అందిస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు..

**జగన్ పర్యటనపై విరుచకపడ్డ ఎమ్మెల్యే దగ్గుపాటి**

పాపిరెడ్డి పల్లిలో క్షణికావేశంలో జరిగిన సంఘటనను.. రాజకీయ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ అధ్యక్షుడు జగన్ పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఆ కుటుంబాన్ని పరామర్శించే ముందు జగన్ రెడ్డి ముందు తన తల్లికి చెల్లికి న్యాయం చేయాలని సూచించారు. మీ బాబాయిని హత్య చేయించి ఆత్మహత్యగా చిత్రీకరించారని..మీ చెల్లెలు న్యాయం కోసం పోరాడుతోందని.. ముందు ఆమెకి న్యాయం చేయాలని సూచించారు. మిమ్మల్ని అడ్డుకోవాలంటే మాకు పెద్ద పని కాదని.. ఈ మాట ఎమ్మెల్యే పరిటాల సునీత ఇప్పటికే చెప్పారన్నారు. కానీ ఆ సంస్కృతి మాది కాదన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా వచ్చి లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించుకోవాలన్నారు. గతంలో తోపుదుర్తి మహేశ్వర్ రెడ్డి అనే వైసిపి కార్యకర్తను రైల్వే పట్టాలపై వేసి చంపారని...మరి ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. మీ ప్రభుత్వ హయాంలో అనేక మందిని హత్య చేశారని... వారిని ఎందుకు పరామర్శించలేదో కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. హత్య రాజకీయాలు చేయడం మొదటి నుంచి జగన్ రెడ్డి అలవాటని దగ్గుపాటి ఫైరయ్యారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, పలు కార్పోరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, పరమేశ్వర్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సైఫుద్దీన్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కుచి హరి, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి తలవాయి వెంకటనారాయణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిఎన్టియుసి రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి మోహన్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి నాయకులు డాక్టర్ హరి, శ్రీనివాస్ గౌడ్, హేమంత్, వేలూరి మారుతి నాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విడపనకల్లులో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలను స్వీకరించనున్న రాష్ట్ర ఆర్థిక %ద%

ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

విడపనకల్లు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.



అనంతపురం, : ఈనెల 8వ తేదీన మంగళవారం విడపనకల్లులో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని విడపనకల్లు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ విషయమై విడపనకల్లు మండలంలోని ప్రతి పౌరుడికి తెలిసేలా సంబంధిత గ్రామాల్లో టాం-టాం కొట్టి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి పిటిషనర్కు రసీదు ఇవ్వాలన్నారు. సంబంధిత అధికారులు నాణ్యతతో, సకాలంలో ఫిర్యాదులు/అభ్యంతరాలను పరిష్కరించడంపై దృష్టి సారించాలన్నారు. విడపనకల్లు తహసీల్దార్ కార్యాలయంలో ఇంటర్నెట్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం, షామియానాలు మరియు ఇతర స్టేషనరీ వంటి అవసరమైన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విడపనకల్లు మండల ప్రజలు ప్రత్యేక పిజిఆర్ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పండుగ వాతావరణంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఏర్పాట్లు



కడప : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవం పండుగ వాతావరణంలో భక్తులందరూ వీక్షించేలా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఒంటిమిట్ట లోని పరిపాలనా జరిగిన సమీక్షలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర విభజన అయ్యాక రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి ఒంటిమిట్ట ఏకశిలానగరాన్ని 2015లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో టిటిడిలో విలీనం చేశారని, అప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టిటిడి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారని గుర్తు చేశారు. 2019లో కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచనలతో తొలిసారి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. నారా చంద్ర బాబు నాయుడు ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపించాలని, అన్నమయ్య నివసించిన ప్రాంతం కనుక ఇక్కడే టీటీడీ ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులు భావించారని గుర్తు చేశారు.ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ది చేయాలని నిర్ణయించారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ పండుగకు ముత్యాల తలంబ్రాలు సమర్పించడానికి ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు వస్తున్నారని వెల్లడించారు.ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు విశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్టుగా టిటిడి , జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను కోరారు. సీఎం వచ్చి వెళ్లేంత వరకు పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైవే సెక్టార్ లలో తిరుపతి, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల నుండి అంబులెన్స్ లను అదనంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**సీసీ కెమెరాలు , డ్రోన్ కెమెరాలు పెంచాలని, వేసవి నేపథ్యంలో**

ఫైర్ సర్వీస్ మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులు వెలుపలికి సులువుగా వచ్చేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని, పార్కింగ్ కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.ఒంటిమిట్ట ఆలయాన్ని ఒక గొప్ప పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి మరియు కడప జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీమతి ఎస్. సవిత మాట్లాడుతూ, అందరూ కలిసి కట్టుగా సమిష్టిగా పనిచేసి శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కల్యాణ వేదిక ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో కల్యాణ వేదిక వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మంత్రులు సూచించారు. గ్యాలరీల్లో భక్తులకు కల్పించాల్సిన వసతులు ఇతర ఏర్పాట్లపై జిల్లా అధికారులతో చర్చించారు. కడప జిల్లా ఎస్పీతో సమన్వయం చేసుకుని పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పటిష్ఠ బందోబస్తు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా, వాహనాల పార్కింగ్, భక్తుల అవసరాలకు తగినన్ని ఆర్ టిసి బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కళ్యాణ వేదిక వద్ద బారికేడ్లు, అన్న ప్రసాదము కౌంటర్లు, లైటింగ్, వైద్యశిబిరాలు, మరుగుదొడ్లు, అదనపు పారిశుద్ధ్య సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. సమీక్షకు ముందు కల్యాణోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులకు జిల్లా కలెక్టర్, టిటిడి జేఈవో, జిల్లా ఎస్పీ, టిటిడి సివిఎస్వో లు నివేదించారు. అంతకుముందు కల్యాణ ప్రాంగణం వద్ద భక్తుల కోసం చేపడుతున్న ఏర్పాట్లను రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, ఎం. రామ్ ప్రసాద్ రెడ్డి, శ్రీమతి ఎస్. సవిత జిల్లా కలెక్టర్ సి. శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం, సివిఎస్వో హర్షవర్ధన్ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ సర్వశ్రీ అదితి సింగ్ తదితర ఉన్నతాధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు.ముందుగా రాష్ట్ర మంత్రులు శ్రీ కోదండరామ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రులకు టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభం స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ మండపంలో జేఈవో మంత్రులకు శేష వస్త్రం కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు.ఈ సమావేశంలో టిటిడి సీఈ సత్యనారాయణ, ఆర్డీవో జాన్ ఇర్విన్, జిల్లా రెవెన్యూ, పోలీసు, హెల్త్, మెడికల్, తదితర పలువురు జిల్లా, టిటిడి అధికారులు పాల్గొన్నారు

# హెల్మెట్ ధారణలో పోలీసులు ఆదర్శంగా నిలవాలి

జిల్లా ఎస్పీ ఆదేశాలతో 30 మంది పోలీసు సిబ్బందికి హెల్మెట్లు పంపిణీ చేసిన అనంతపురం రూరల్ డీఎస్పీ



అనంతపురం రూరల్ : హెల్మెట్ ధారణలో పోలీసులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలు మేరకు ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ లో 30 మంది పోలీసు సిబ్బందికి సి.ఐ హేమంత్ కుమార్, ఎస్సై విజయకుమార్ తో కలిసి ఆయన ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ద్విచక్ర వాహన చోదకులకు రక్షణ కవచమైన హెల్మెట్ ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ధరించాలన్నారు. ముఖ్యంగా టూవీలర్ పై వెళ్లే ప్రతీ పోలీసు హెల్మెట్ ధరించడం మరచిపోరాదన్నారు.

# సెలబ్రిటీలు తాగే నీటిని సామాన్యులకు అందుబాటులోకి తెచ్చారు

పూర్ జల్ అల్కలైన్ వాటర్ సొల్యూషన్స్

ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

నగరంలోని మాసినేని గ్రాండ్ లో ఘనంగా కార్యక్రమం

లీటర్ 20రూపాయలకు విక్రయించడం హర్షించదగ్గ విషయం

ఈ నీటిని ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రమోట్ చేస్తానన్న దగ్గుపాటి



అనంతపురం అర్బన్ : సెలబ్రిటీలు తాగే నీటిని సామాన్యులకు తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకొచ్చారని.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో ప్యూర్ జల్ అల్కలైన్ వాటర్ ప్లాంట్, ప్యూరిఫైయర్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతపురం నగరానికి చెందిన బాలాజీ ఎంటర్ప్రైజెస్ అధినేత వేణుగోపాల్ అల్కలైన్ వాటర్, వాటర్ సొల్యూషన్స్ ను ప్రారంభించారు. నగరంలోని హోటల్ మాసినేని గ్రాండ్ లో లాంఛనంగా సొల్యూషన్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ప్యూర్ జల్ కంపెనీకి సంబంధించిన ప్యూరిఫైయర్స్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్కలైన్ వాటర్ అంటే గతంలో సెలబ్రిటీలు మాత్రమే తాగే వారని..సినీ నటులు, ప్రముఖ రాజకీయ నాయకులు, క్రికెటర్లు వంటి వారు మాత్రమే ఉపయోగించేవారన్నారు. ఈ నీరు మార్కెట్లో అధిక ధర ఉండేదన్నారు. కానీ ఇలాంటి నీటిని అనంతపురం నగరంలో కేవలం 20 రూపాయలకు మాత్రమే విక్రయించే విధంగా ప్యూర్ జల్ కంపెనీ ప్రతినిధులు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్యూరిఫైయర్స్ గతంలో అధిక ధరలు ఉండేవని, ఇప్పుడు సామాన్యులకు అందుబాటు ధరలలో ఉండడం విశేషం అన్నారు. ఈ నీటిని ప్రభుత్వ కార్యక్రమాల్లో వినియోగించే విధంగా ప్రమోట్ చేస్తానని.. ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. బాలాజీ ఎంటర్ప్రైజెస్ అధినేత వేణుగోపాల్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్యూర్ జల్ సీఈవో ఖాజా హుస్సేన్, జిజిహెచ్ సర్జన్ రామస్వామి నాయక్, పావని హాస్పిటల్స్ అధినేత గుప్తా రవీంద్ర, మాజీ సైనిక సంఘం అధ్యక్షుడు విక్రె రంగారెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకుడు జగదీష్, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, డైరెక్టర్ కడియాల కొండన్న, టిడిపి నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, టిడిపి నాయకులు వడ్డే వెంకటేష్, బండి కాశీ విశ్వనాథ్, ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీలతో పన్నులు చెల్లించండి

### ఆస్తి పన్ను చెల్లించండి మీ డబ్బు ఆదా చేసుకోండి

### పురపాలక కమిషనర్ రాముడు



పులివెందుల : పులివెందుల పురపాలక సంఘము నందు ఇంటి పన్నులు మరియు ఖాళీ జాగా పన్నులపై 5% రాయితీ తో చెల్లించి మీ డబ్బు ఆదా చేసుకోండి అంటూ పురపాలక కమిషనర్ రాముడు పేర్కొన్నారు ఈ సందర్భంగా తెలియజేస్తూ ఇందుమూలముగా భవన యజమానులకు మరియు ఖాళీ స్థల యజమానులకు తెలియజేయడమేమనగా 2025 -26 సంవత్సరమునకు గాను మీరు చెల్లించవలసిన ఇంటి పన్నులు మరియు ఖాళీ జాగా పన్నులు ఏక మొత్తములో చెల్లించి 5 % రాయితీ పొందుటకు జి.ఓ. నెం. 267 తేదీ 30.04.2025 లోపు చెల్లించుటకు ప్రభుత్వం వారు అవకాశం కల్పించియున్నారు, కావున పట్టణ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని పన్నులు చెల్లించు వారు పురపాలక సంఘ కార్యాలయ కౌంటర్ నందు గాని వార్డు సచివాలయము నందు గాని, ఆన్లైన్ నందు గాని మరియు పురమిత్ర ఆప్ నందు గాని సకాలములో పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించవలసినదిగా కోరడమైనది.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజు ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్య సేవ పథకం) లేని దౌర్భాగ్య స్థితిలో ఆంధ్రప్రదేశ్.

### తక్షణమే రూ.3500 కోట్లు బకాయిలు చెల్లించాలని విజయ జ్యోతి డిమాండ్..



కడప : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం రోజున ఆరోగ్యశ్రీ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం లేని దౌర్భాగ్య స్థితిలో ఆంధ్రప్రదేశ్ ఉందని డిసిసి అధ్యక్షురాలు డిఎన్. విజయ్ జ్యోతి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా కడప నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడు ఆంధ్రప్రదేశ్లో పేదలకు వైద్యం అందుబాటులో లేని స్థితిలోకి వచ్చిందన్నారు. బకాయిలు చెల్లించకుండా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద సేవలు కొనసాగించలేమని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ స్పష్టం చేసింది. 2025,మార్చి నెల 7వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ రాసిన లేఖలోను ఏప్రిల్ 7 నుంచి వైద్య సేవలు కొనసాగించలేమని పేర్కొంది. రూ.3500 కోట్లు కట్టలేని స్థితిలో ఆంధ్రప్రదేశ్ ఉందంటే సిగ్గుచేటు అని విజయ జ్యోతి అన్నారు . నెల రోజులు టైం ఇచ్చినా కూడా దానిమీద ఎటువంటి చర్య తీసుకోకపోవడం బాధాకరం. ఇప్పటికైనా తక్షణమే రూ.3500 కోట్లు విడుదల చేయాలని, పేదల ఆరోగ్యం కాపాడాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ సమావేశంలో జమ్మలమడుగు అసెంబ్లీ సమన్వయకర్త సింగం శివ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, సయ్యద్ గౌస్ పీర్, కదిరి ప్రసాద్ గౌడ్, రఫీఖ్ ఖాన్, మామిళ్ళ నరసింహులు, మామిళ్ళ బాబు, పాలగిరి శివ, శ్యామలమ్మ హరిప్రసాద్, మైనుద్దీన్ పాల్గొన్నారు.

## సవరణ బిల్లు రద్దు చేయించి తీరుతాం అరెస్టులకు భయపడం ముస్లిం సమైక్య వేదిక..



కడప : మచిలీపట్నం సిటీ స్థానిక రాజుపేట షాది ఖానా నుండి ముస్లిం సమైక్య వేదిక ఆధ్వర్యంలో వివిధ ముస్లిం సంఘాలు సిపిఐ సిపిఎం చేపట్టిన సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ భారీగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో దాదాపు 5000 మంది ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని కోనేరు సెంటర్ వరకు ర్యాలీని జయప్రదంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సమైక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ గారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కుల మతాల మధ్య చిచ్చు పెట్టి వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదించి ముస్లిం సమాజ ఆత్మాభిమానానికి తూట్లు పొడిచారన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముస్లిల ఓట్లతో గద్దెనెక్కి సవరణ బిల్లుకు మద్దతు తెలపడం క్షమించరాని నేరం వీరు చరిత్రహీనులుగా మిగిలిపోతారు అన్నారు ఈ సవరణ రద్దు చేయకుంటే పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు ర్యాలీలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.




## ఏప్రిల్ 1 తేదీ నుండి కడప బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల పున ప్రారంభం..

కడప : కడప పట్టణం ,రిమ్స్ రోడ్డులోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నందు ఇంటర్మీయట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఏప్రిల్ 1 వ తేదీ నుండి తరగతులు మొదలైనవి.మొదటి సంవత్సర విద్యార్థులకు అడ్మిషన్లు ఏప్రిల్ 7 వ తేదీ నుండి మొదలైనవి.బాలికలకు కూడా ప్రవేశం కలదు.అప్లికేషన్ల కొరకు కళాశాలనందు సంప్రదించవలసిందిగా నూతన ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్.హబీబుల్లా తెలపడమైనది.

# డ్వాక్రా మహిళలకు కుచ్చుటోపి

### 2000 ఇన్సూరెన్స్ కడితే 50000 ఇస్తాం మహిళలు మోసం చేసిన సత్యఫైనాన్స్ కంపెనీ

పులివెందుల : పులివెందుల పట్టణంలోని ఎర్రగుడిపల్లెలో సత్య ఫైనాన్స్ కంపెనీ కి చెందిన కొంతమంది వ్యక్తులు ఎర్రగుడిపల్లెలో మహిళా స్వయం సహాయ బృందావుల మహిళలకు 2000 ఇన్సూరెన్స్ కడితే ఒక గంటలో 50,000 ఇస్తామని చెప్పి సుమారు 18 మంది దగ్గర నుంచి 2000 అకౌంట్లో వేయాలని చెప్పారు. దీంతో కూలి పనులకు వెళ్లే మహిళలు అందరూ. ఎర్రిగుడిపల్లెలో కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు అంటున్నారు మహిళ దగ్గరికి వెళ్లి మా కంపెనీ కర్నూలు నంద్యాల కడప తిరుపతి నెల్లూరు విజయవాడ విశాఖపట్నం తో పాటు తెలంగాణ వ్యాప్తంగా మహిళా స్వయం సహాయ బృందం సభ్యులకు రెండు వేల రూపాయలు మా అకౌంట్లో వేయాలి వేస్తే 50000 ఇస్తున్నామని అదే మాదిరిగా మీకు కూడా ఇస్తామని నమ్మబలికారు. సుమారు 18 ఒక్కొక్కరు 2000 2000 చొప్పున సుమారు 12 మంది వారి అకౌంట్ లోకి.. వేశారు ఏపీజీబీ బ్యాంక్ అధికారులకు డౌట్ రావడంతో. అకౌంట్లు వేసే మహిళలకు ఈ విషయాన్ని తెలియజేశారు. దీంతో మిగిలిన స్వయం సహాయక మహిళలు డబ్బులు వేయకుండా నిలిపివేశారు కొలినాలు చేసుకునే కుటుంబాలు పోషించుకుంటున్న మహిళలకు సత్య కంపెనీకి చెందిన కొంతమంది వ్యక్తులు ఇలా చేయడం ఏమిటంటే మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## శ్రీ వాల్మీకి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాలువ...



కనేకల్ : కనేకల్ మండల పరిధిలోని హనకనహాల్ గ్రామంలోన సోమవారం రోజున రాయదుర్గం ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వాల్మీకులకు మూల పురుష దైనటువంటి రామాయణం రచించిన మహా ఋషి శ్రీ వాల్మీకి మహర్షిని ఆరాధ దైవంగా కొలుస్తున్న వాల్మీకులు ఆ మహార్షి నీ మూర్తిగా ప్రతిష్టించి పూజలు నిర్వహించారు ,వాల్మీకులు. ఈ వాల్మీకి మహర్షి మూర్తిని ఆవిష్కరించడానికి హనకన హాల్ గ్రామస్తులు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలకు చిరునామా కాంగ్రెస్ నేత అమర్ నాధ రెడ్డి

### భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లి : కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని చిల్లర రాజకీయాలు చేసేది అమర్ నాధ రెడ్డి అని భాజాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వేంపల్లి లో ఆయన మాట్లాడుతూ ఒక జాతీయ వాద సిద్ధాంతం తో పని చేస్తున్న నన్ను చిల్లర రాజకీయాలు చేస్తున్నావని అంటావా అమర్ నాధ రెడ్డి చూడు ఇక నీ చిట్టా విప్పుతా అంటూ మాజీ రాజ్యసభ సభ్యులు పెద్దలు తులసిరెడ్డి గారిని అడ్డం పెట్టుకుని అనేక చిల్లర రాజకీయాలకు తెర తీసింది అమర్నాథరెడ్డి అని అన్నారు. ఆయన మెప్పు పొందెందుకు అనేక మందిని పార్టీ కి దూరం చేసిన ఘనత అమర్నాథ్ రెడ్డ్ కి దక్కుతాదని చెప్పారు. ఈయన గారిని నమ్మి అనేక మంది ట్రిపుల్ ఐటీ లో ఉద్యోగాల నిమిత్తం డబ్బులిచ్చి మోసపోయారని చెప్పారు. తులసిరెడ్డి గారు తులసి వనం లాంటి వారు వారి జతలో చేరిన నువ్వు ఒక గంజాయి మొక్కవని తెలిపారు. వేంపల్లి సతీష్ రెడ్డి ద్వారా బద్వేల్ వీరారెడ్డి దగ్గర చేరి ఆయన దగ్గర చిల్లర రాజకీయాలు చేయడం తో నిన్ను ప్రక్కన పెట్టిన విషయం వాస్తవం కదా అని అన్నారు. అదే సతీష్ రెడ్డి ని బహిరంగంగా విమర్శించినది నువ్వు కదా అని అన్నారు. ఇక చివరికి చేసేది ఏమీ లేక కందుల శివానంద రెడ్డి గారి ఐటిఐ లో పనిచేస్తూ వారికి నమ్మినబంటు అని చెప్పి వారి కాంప్లెక్స్ లోని ఉన్నవారి దగ్గర చిల్లర రాజకీయాలు చేసి డబ్బులు గుంజింది వాస్తవం కాదా అని అన్నారు. అదే కందుల నానీ నీ మీద విచారణ చేయించి చిల్లర రాజాకీయాలు చేసావని గుర్తించి నిన్ను కాంప్లెక్స్ బాడుగలు రాబట్టవద్దు అని వార్నింగ్ ఇవ్వలేదా లేదా అమృనాధ రెడ్డి అని అన్నారు.నువ్వు కావాలంటే చెప్పు నీ వద్ద మోసపోయినవారి లిస్టు పెట్టడానికి నేను సిద్ధం గా ఉన్నానని చెప్పారు. సాయంకాలం పత్రికలో పనిచేస్తున్నంత కాలం చిల్లర రాజకీయాలకు పాల్పడడం తో నిన్ను వారు విలేకరిగా తీసేసింది వాస్తవం కదా అని అన్నారు. ఇప్పుడు విశాలాంధ్ర పత్రిక ను అడ్డు పెట్టుకుని చిల్లర రాజకీయాలు చేస్తున్నది నువ్వు కాదా అని అన్నారు. నేను గారిని కలసి వేంపల్లి గ్రామపంచాయితీ లో జరిగిన అవినీతి మీద విచారణ చేయించాలని కోరిన తర్వాత నువ్వు అవినీతి ఆరోపణలు వున్న ఉద్యోగి దగ్గర చిల్లర గుంజి తులసిరెడ్డి గారిని కార్యాలయం నకు తీసుకువెళ్లి హల్ చల్ చేసింది నువ్వు కదా అమరనాధ రెడ్డి అని అన్నారు. వేంపల్లి బజారులో కాని, అడ్డరోడ్డు లో కాని, బస్టాండ్ లో కాని మనం ఇద్దరం నిలబడతాం ఎవరు చిల్లర రాజకీయాలు చేస్తున్నది చెప్తారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అక్రిడియషన్ పొంది రాజకీయ పార్టీ లో ఎలా పనిచేస్తావ్ అమరానాధ్ రెడ్డి ఇదే విషయం పై జిల్లా కలెక్టర్ ను కలసి నువ్వు పాల్గొన్న కార్యక్రమాల వివరాలు చెబుతా తర్వాత కందుల ఇన్విజిలెటర్ గా పనిచేస్తూ విద్యార్థులను పాస్ చేయిస్తానని చెప్పి డబ్బులు గుంజిన సంగతి వాస్తవం కాదా త్రిపాత్రాబినయం చేస్తూ మూడు రకాల చిల్లర పనులు పనులు నువ్వు చేస్తున్నా నీ తండి చనిపోయినప్పుడు పాడే మోసాడు చూడు తులసి రెడ్డి గారు అది ఆయన గొప్పదనం సిగ్గుండాలి ఇన్ని సంవత్సరాలు నుండి ఎంతమంది దగ్గర చిల్లర పనులుచేసావో ఒక సారి ఆత్మవిమర్శ చేసుకో అని అన్నారు.ఈ కార్యక్రమం లో భాజపా మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ మెడికేర్ మిషన్ ఆసియాలోనే తొలిసారిగా అందించబడుతున్న ప్రత్యేకమైన సేవ.

### ఆరోగ్య శాఖామంత్రి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ మెగా శిబిరాలు నియోజకవర్గ ప్రజలకు వరం లాగా మారాయి.

### రాష్ట్ర ప్రజలందరికీ వైద్య సేవలు అందించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

### ఎంపీ. బీకే పార్థసారథి.





బత్తలపల్లి : బత్తలపల్లి ఏప్రిల్ 07 :- ధర్మవరం నియోజకవర్గం లోని బత్తలపల్లి మండలంలో హాస్పిటల్ ఆన్ వీల్స్ అనే వైద్య శిబిరాన్ని ఎంపీ. పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గంలో ఇటువంటి వైద్యశిబిరాలు నిర్వహించడం ప్రజలకు ఎంతో ఉపయోగముతో పాటు చక్కటి ఆరోగ్యాన్ని కూడా చేకూరుతాయని తెలిపారు. ఓ అత్యవసర పనిమీద ఆరోగ్య శాఖామంత్రి ముఖ్యమంత్రి పిలుపుమేరకు వెళ్లడం జరిగిందని తెలిపారు. మొబైల్ మెడికేర్ మిషన్ ను వారు ప్రారంభించి, ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రజలకు అంకితం చేశారు. ఇది ఆసియాలోనే తొలిసారిగా అందించబడుతున్న ప్రత్యేకమైన సేవ అని తెలిపారు. ఈ శిబిరం రాష్ట్ర ఆరోగ్యశాఖ సహాయముతో నిర్వహించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ శిబిరంలో ప్రత్యేక వైద్య సేవలు ఆధునిక నిర్ధారణ పరికరాలతో అందించడం శుభదాయకం అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో ఆరోగ్య రథం అనే పేరుతో సేవలను మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల వరకు చేరేలా తయారు చేయబడింది అని తెలిపారు. శిబిరంలో వైద్య చికిత్సలతో పాటు మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. నిపుణుల వైద్య బృందాల ద్వారా ఉచిత వైద్య పరీక్షలు ఓపిడి, ఎక్సరే సేవలు, లాబరేటరీ పరీక్షలు, సాధారణతో పాటు కంటి స్క్రీనింగులు, ముక్కు, నాడి, ఎన్సీడీ స్క్రీనింగ్ కూడా అందించడం జరిగిందన్నారు. కార్పొరేట్ హాస్పిటల్ కు దీటుగా ఈ శిబిరాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. అంతేకాకుండా నేడు భారతదేశ ప్రపంచవ్యాప్తంగా కొత్త తరహా వైద్య సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోనే వైద్య శాఖలో పెను మార్పులను తీసుకొని వచ్చేందుకు నాటి ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. కార్పొరేట్ హాస్పిటల్కు ధీటుగా నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను పేద ప్రజలకు అందించేందుకు మంత్రి తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. తదుపరి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు కూడా వారు తెలియజేశారు. మంత్రి కొన్ని అనివార్య కారణాల వలన ఈ శిబిరానికి రాలేకపోయారని వారు తెలిపారు. మంగళవారం తాడిమర్రి మండలంలో యధాప్రకారం శిబిరం కు మంత్రి హాజరవుతారని తెలిపారు. ఇవాళ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత కేల్ ఇండియా అని ఫిట్ ఇండియా అని మన ప్రాచీరమైన యోగ ఏదైతే ఉందో జూన్ 21వ తేదీన యోగా దినోత్సవం గా ప్రకటన చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యానికి యోగా కూడా ఎంతో అవసరమని తెలిపారు.



నియోజకవర్గంలో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణలో పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో మెలకువలను తెలుపుతూ వైద్య చికిత్సలను అందించడం శుభదాయకమైనది అని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య విషయంలో ఇటువంటి శిబిరాలు నిర్వహణ అందరికీ ఆమోదయకరమైనదిగా ఉందని తెలిపారు. నేడు ప్రజలు తమ ఆరోగ్య విషయంలో కార్పొరేట్ హాస్పిటల్కు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన సేవలు అందించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీలతో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్, హార్ట్ ఎటాక్ తదితర జబ్బులకు కూడా మెరుగైన వైద్యమును అందించేందుకు వైద్యశాఖ ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులకు, అత్యవసరమైన వ్యాధులకు ప్రభుత్వ వైద్యశాలతో పాటు కార్పొరేట్ హాస్పిటల్లో కూడా వైద్యం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రోగులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. ఇవాళ ఒక విజినరీ లీడర్ గా ఉన్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో గత ఐదు సంవత్సరాలుగా ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ రూపంలో ఆరోగ్యాన్ని పరుగులు పెట్టేటువంటి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ రాష్ట్రంలో విప్లవాత్మకమైనటువంటి మార్పులు కూడా తప్పకుండా వస్తాయని వారు స్పష్టం చేశారు. ఆరోగ్యశాఖ మంత్రి తరఫున వైద్యులకు ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో, డిప్యూటీ డిఎంహెచ్వో, మెడికల్ కోఆర్డినేటర్ ప్రదీప్, దయాకర్, బిజెపి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర, టిడిపి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, గోనుగుంట్ల విజయ్ కుమార్, మహేష్ చౌదరి, కోటి బాబు, ఆకులేటి వీరనారప్ప, కావేటి మల్లికార్జున, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ సురేంద్రనాయుడు, సతీష్, నెట్టం రమణ, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు మరియు వివిధ విభాగాల వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమం

### పజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యత- జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు .





రాయచోటి, ఏప్రిల్ 7: ప్రజల సమస్యలను స్పష్టంగా తెలుసుకొని వాటిని చట్టపరిధిలో విచారించి న్యాయం అందించడానికి అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అన్నారు, "ప్రజా సమస్యల పరిష్కార వేధిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు,అంతేకాక సబ్ డివిజన్ పరిధిలో సర్కిల్ పరిధిలో మరియు పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను పూర్తిగా విని చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని, పరిష్కరించి సత్వర న్యాయం చేయాలని, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసు అధికారులను ఆదేశించారు, వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు, సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు పోలీసు సిబ్బంది సహాయం చేసి, ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. సమస్య తీవ్రత ఎలా ఉన్నా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి నిర్ణీత గడువు లోపల పరిష్కారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని, సమస్యను గూర్చి చింతించకుండా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేసి పరిష్కారం పొందవచ్చని ఎస్పీ ఫిర్యాదుదారులకు భరోసా కల్పించారు

### నడవలేని స్థితిలో వచ్చిన బాధితుల వద్దకే వెళ్లి ఫిర్యాదులు తీసుకున్న ఎస్పీ

నడవలేని స్థితిలో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఇద్దరు వృద్ధులు, ఓ వికలాంగురాలు బాధితుల వద్దకే వెళ్లి ఎస్పీ ఫిర్యాదులు తీసుకున్నారు. (1)భూమి అమ్మ వద్దని చెప్పినందుకు కొడుకు కోడలు హింసిస్తూ.కొడుతున్నారని, న్యాయం చేయాలని, రామసముద్రం నుండి వచ్చిన కరమల రత్నమాచారి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్పి గారు తక్షణమే విచారించి రత్నమాచారి సమస్యను పరిష్కరించాలని, మదనపల్లి డీఎస్పీ ని ఆదేశించారు. (2)ఓ వ్యక్తి నన్ను నమ్మించి అధిక మొత్తంలో బ్యాంక్ లోను ఇప్పిస్తానని, డబ్బులు. బంగారు చైన్ తీసుకొన్నాడని, అటు లోన్ ఇప్పించకుండా, ఇచ్చిన డబ్బులు, బంగారు చైన్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని, రాయచోటి పట్టణం నుండి వచ్చిన బుడ్డా కుమారి గారు. న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్పి గారు చట్టరీత్యా బుడ్డా కుమారి గారి సమస్యను పరిష్కరించాలని, రాయచోటి పట్టణ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు. (3)ఇంటి స్థలం గురించి కోర్టులో కేసు ఉందని, వాదనలు జరుగుతున్నాయని అయినా ఆ వ్యక్తి మా స్థలంలో అక్రమ కట్టడాలు కట్టి దౌర్జన్యం చేస్తున్నాడని, రాజంపేట టౌన్ మన్నూరు పోలీసు స్టేషన్ పరిధిలోని పగిడిపాల కృష్ణవేణమ్మ న్యాయం చేయాలని పిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్పి చట్టరీత్యా కృష్ణవేణమ్మ గారి సమస్యను పరిష్కరించాలని, మన్నూరు ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు.

## తల్లి చెల్లికి న్యాయం చేయనివాడు..

# కార్యకర్తలకు ఏం చేస్తాడు


### వైసీపీ అధినేత జగన్ రెడ్డికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఫైర్




అనంతపురం అర్బన్, మీ బాబాయిని హత్య చేసి.. ఆత్మహత్యగా చిత్రీకరించారు న్యాయం కోసం మీ చెల్లి పోరాడుతోంది.. ముందు ఆమెకి న్యాయం చెయ్ పాపిరెడ్డిపల్లిలో క్షణికావేశంలో ఒక ఘటన జరిగింది దానిని రాజకీయ హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు మిమ్మల్ని అడ్డుకోవాలంటే మాకు పెద్ద పని కాదు.. ఆ మాట సునీతక్క చెప్పారు కానీ ఆ సంస్కృతి మాది కాదు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా వచ్చి పరామర్శించుకో తోపుదుర్తి మహేశ్వర్ రెడ్డి అనే కార్యకర్తను రైల్వే పట్టాలపై చంపారు ఆరోజు నువ్వు ఎందుకు ఆ కార్యకర్తను పరామర్శించలేదు వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక మందిని హత్య చేశారు వారినెందుకు పరామర్శించలేదు హత్య రాజకీయాలు చేయడం మొదటి నుంచి జగన్ రెడ్డి అలవాటు.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్


## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్లు ఇస్తామన్న దగ్గుపాటి



అనంతపురం, : అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో సోమవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 18 మందికి 20 లక్షల వరకు సీఎంఆర్ఎఫ్ సాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత పది నెలల కాలంలో అర్బన్ నియోజకవర్గానికి కోటి రూపాయల వరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు అందిన సాయంలో 50 శాతం వరకు మైనార్టీలు ఉన్నారన్నారు. పేదలకు నేరుగా సాయమందిస్తున్న ప్రభుత్వం తమ ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఒక్క ఇళ్లు కూడా నిర్మించకుండా బిల్లులు చేసుకుని సొమ్ము చేసుకున్నారని విమర్శలు చేశారు. ప్రస్తుతం పదివేల పైగా ఇల్లు నిర్మిస్తున్నామని..త్వరలోనే అవి లబ్ధిదారులకు అందు తాయన్నారు. టిడ్కో ఇళ్లు 2019 వరకు ఎంతవరకు పనులు జరిగాయో నేటికీ అదే పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం టిడ్కో ఇళ్లు కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజే స్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా ప్రభుత్వం నుంచి సాయం అందిస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో సెమీ కండక్టర్ల మార్కెట్ దూకుడు.. ఆరేళ్లలో రెట్టింపు అయ్యే అవకాశం



మన దేశంలో సెమీ కండక్టర్ మార్కెట్ శరవేగంతో పరుగులు తీస్తోంది. ఈ రంగం తనమైన ముద్ర వేసుకుంటూ ప్రగతి పథంలో పయనిస్తోంది. దీని వల్ల ప్రపంచంలో మనకంటూ ప్రత్యేక గుర్తింపు రావడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి. అలాగే విదేశాల నుంచి సెమీ కండక్టర్లను దిగుమతి చేసుకునే బాధ కూడా తప్పింది. ఈ నేపథ్యంలో 2030 నాటికి సెమీ కండక్టర్ మార్కెట్ 103.4 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీ కండక్టర్ అసోసియేషన్ (ఐఈఎస్ఏ) ఇటీవల తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం మన దేశంలో సెమీ కండక్టర్ మార్కెట్ రూ.52 బిలియన్ల డాలర్లుగా ఉంది. ఈ రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో 2030 నాటికి 103.4 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. కేవలం ఆరేళ్లలోనే రెట్టింపు ప్రగతి సాధిస్తుందని లెక్కలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని చూస్తుంటే ఇది వందశాతం నిజమేనని నిపుణులు చెబుతున్నారు. ఆధునిక కాలంలో టెక్నాలజీ విపరీతంగా పెరిగింది. ప్రజలకు అవసరమైన అనేక వస్తువులు మార్కెట్ లోకి వస్తున్నాయి. వాటిలో ఎలక్ట్రానిక్ వస్తువులు చాలా ముఖ్యమైనది. వీటి తయారీలో సెమీ కండక్టర్లను వినియోగిస్తారు. మన ఇంటిలో వాడే ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువులోనూ ఇవి తప్పనిసరిగా ఉంటాయి. సెమీ కండక్టర్ పరిశ్రమ అభివృద్ధికి అనేక కీలక రంగాలను వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. ఇక్కడ తయారు చేసిన చిప్ లను అనేక ఎలక్ట్రానిక్స్ వస్తువుల్లో వాడతారు. మొబైల్ హ్యాండ్ సెట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), టెలి కమ్యూనికేషన్స్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, ఏరోస్పేస్, డిఫెన్స్ తదితర రంగాలలో వీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, ఐటీ, పారిశ్రామిక అప్లికేషన్ల ద్వారా సెమీ కండక్టర్ పరిశ్రమకు దాదాపు 70 శాతం ఆదాయం వస్తోంది. ఐఈఎస్ఏ అధ్యక్షుడు అశోక్ చందక్ మాట్లాడుతూ ఫ్యాబ్ లు, ఓఎస్ఏటీలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, పెరిగిన ఆర్ అండ్ డీ పెట్టుబడులు, సహకార పరిశ్రమల చొరవతో భారత సెమీ కండక్టర్ పరిశ్రమ ప్రగతి పథంలో పరుగులు తీస్తోందన్నారు. ఐఈఎస్ఏ చైర్మన్ వి.వీరప్పన్ మాట్లాడుతూ ఈ పరిశ్రమ మార్కెట్ 2030 నాటికి 13 శాతం సీఏజీఆర్ (కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు) కు చేరుకుంటుందన్నారు. మనం వినియోగించే అనేక వస్తువులలో సెమీ కండక్టర్లు కీలకంగా ఉంటాయి. త్రీడీ ప్రింటింగ్ మెషీన్లు, సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల నుంచి ఎయిర్ కండీషనర్లు, రిఫ్రిజిరేటర్లలోని ఉష్ణోగ్రతల సెన్సార్లు, బ్యాంకు ఏటీఎంలు, కంప్యూటర్, కాలిక్యులేటర్, స్తోలార్ ప్లేట్లు.. ఇలా అనేక వాటిలో వీటి అవసరం ఉంటుంది.

## ఈ బ్యాంకుల్లో ఎఫ్‌డీలపై అత్యధిక వడ్డీ.. సీనియర్ సిటిజన్లకు పండగే..!

వివిధ బ్యాంకులు అమలు చేసే ఫిక్స్ డ్ డిపాజిట్ (ఎఫ్ డీ) పథకాలకు ప్రజల ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుంది. కాలానుగుణంగా ఎన్ని పెట్టుబడి మార్గాలు వచ్చినప్పటికీ వీటికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. నిర్ణీత కాలానికి అసలుతో కలిపి వడ్డీ పొందడం, మార్కెట్ రిస్కులతో సంబంధం లేకుండా రాబడి రావడంతో వీటిలో డబ్బులను ఎక్కువ మంది ఇన్వెస్ట్ చేస్తారు. అలాగే సీనియర్ సిటిజన్లు తమ డబ్బులను వీటిలోనే పెట్టుబడి




పెడతారు. సాధారణ ఖాతాదారులతో పోల్చితే వీరికి బ్యాంకులు ఎక్కువ వడ్డీని అందిస్తాయి. ఈ నేపథ్యంలో సీనియర్ సిటిజన్లకు 9.5 శాతం వరకూ వడ్డీని అందిస్తున్న బ్యాంకుల వివరాలు ఇలా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన రెపోరేటును 25 బేసి పాయింట్లకు తగ్గించింది. అంటే 6.50 శాతం నుంచి 6.25 శాతానికి కుదించింది. దీని వల్ల రుణ గ్రహీతలకు ఈఎంఐ భారం నుంచి మినహాయింపు లభిస్తుంది. కానీ ఎఫ్‌డీలలో పెట్టుబడిదారులకు వడ్డీ తగ్గిపోతుంది. రిజర్వ్ బ్యాంకు నిర్ణయం మేరకు బ్యాంకులు త్వరలో తమ ఎఫ్ డీలపై వడ్డీని తగ్గిస్తాయి. ఈ నేపథ్యంలో ముందుగానే ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలలో డబ్బులు పెట్టడం మంచిది. దీనివల్ల ప్రస్తుతం అమలవుతున్న రేట్లను పొందవచ్చు. సీనియర్ సిటిజన్లకు ఎఫ్ డీలపై అధిక వడ్డీ ఇస్తున్న బ్యాంకులు ఇవే..

### స్మాల్ ఫైనాన్స్ ?బ్యాంకులు

యూనియన్ ?స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 1001 రోజుల డిపాజిట్‌కు 9.5 శాతం వడ్డీని లభిస్తుంది.

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెండేళ్ల నుంచి మూడేళ్ల వరకూ డిపాజిట్లకు 9.1 శాతం వడ్డీ అమలవుతోంది.

సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో ఐదేళ్ల డిపాజిట్లపై 9.1 వడ్డీ ఇస్తున్నారు.

ఈక్విటాస్ బ్యాంకులో 888 రోజులకు 9 శాతం వడ్డీ అమలవుతుంది.

ఈఎస్ఏఎఫ్ బ్యాంకులో (888 రోజులు) 8.88 శాతం, జన ఫైనాన్స్ లో (ఏడాది నుంచి మూడేళ్లు ) 8.75 శాతం, ఉజ్జీవన్ బ్యాంకులో (12 నెలలు) 8.75 శాతం ఇస్తున్నారు.

### ప్రైవేటు రంగ బ్యాంకులు

బంధన బ్యాంకులో ఫిక్స్ డ్ డిపాజిట్లపై ఏడాదికి 8.55 శాతం వడ్డీని అమలు చేస్తున్నారు.

డీసీబీ బ్యాంకులో 8.55 శాతం వడ్డీని ఇస్తున్నారు.

ఎస్‌బీఎం బ్యాంకులో 18 నెలల నుంచి రెండేళ్ల కంటే తక్కువ రోజులకు ఎఫ్‌డీలపై 8.75 వడ్డీని ఇస్తున్నారు.

సౌత్ ఇండియన్ బ్యాంకులో 18 నెలల డిపాజిట్లపై 7.90 శాతం వడ్డీ ఇస్తున్నారు.

కర్నాటక బ్యాంకులో 375 రోజులకు 8 శాతం వడ్డీ పొందవచ్చు.

### ప్రభుత్వ బ్యాంకులు

బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, యూనియన్ బ్యాంకులలో ఎఫ్ డీ లపై 7.80 శాతం వడ్డీని పొందవచ్చు.

బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలో 7.95 శాతం వడ్డీని అమలు చేస్తు?న్నారు.

పంజాబ్, సింధ్ బ్యాంకులలో 7.95 శాతం వడ్డీని పొందవచ్చు.

కెనరా బ్యాంకులో 7.90 శాతం ఇస్తున్నారు.

## ఆ ఒక్క బటన్ నొక్కితే బ్యాంకు ఖాతా ఖాళీ.. సైబర్ నేరగాళ్ల కొత్త స్కామ్




ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ (ఐవీఆర్)ను బ్యాంకులు, టెలికాం ప్రొవైడర్లు, కస్టమర్ సర్వీస్ హెల్ప్ లైన్లు ఉపయోగిస్తాయి. వాయిస్ కమాండెంట్, కీప్యాడ్ ఇన్ పుట్ లను ఉపయోగించి సేవలను అందజేస్తాయి. ఇంగ్లిష్ కోసం 1, బ్యాలెన్స్ విచారణ కోసం 2 నొక్కండి అని వినిపించేవి ఈ కోవలోకే వస్తాయి. దీన్నే సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. దీని ద్వారా ప్రజలను మోసం చేసి లక్షలు దోచుకుంటున్నారు. ఇటీవల బెంగళూరుకు చెందిన ఒక మహిళకు ఎస్ బీఐ బ్యాంక్ ఐవీఆర్ సిస్టమ్‌ను అనుకరించే ఆటోమేటెడ్ ఫోన్ కాల్ వచ్చింది. ఆమెకు ఎస్బీఐలో ఖాతా ఉండడంతో దానికి స్పందించింది. ఆమె ఖాతాను నుంచి రూ.2 లక్షలు బదిలీ అయ్యాయని, వాటిని ఆపాలంటే నిర్దిష్ట సూచనలు పాటించాలని దాని స్సారాంశం. ఆ ఐవీఆర్ కాల్ ను నమ్మిన ఆ మహిళ అలాగే పలు కీలు నొక్కింది. వెంటనే రూ.2 లక్షలు డ్రా చేయబడ్డాయంటూ ఆమెకు సెల్ కు మెసేజ్ వచ్చింది. అనంతరం బాధితురాలు జరిగిన విషయాన్ని బ్యాంకు అధికారులకు వివరించగా, అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఇదే విధంగా శ్రీ విజయ పురం డాలీగంజ్‌కు చెందిన వ్యక్తి సుమారు రూ.80 వేలు పోగొట్టుకున్నాడు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నుంచి అతని మొబైల్ నెట్‌వర్క్ సస్పెండ్ చేయబడుతుందని హెచ్చరిస్తూ 2024 సెప్టెంబర్ లో అతడికి హెచ్చరిక వచ్చింది. ఆ కాల్ సమయంలో 9 నొక్కాలని అతనికి సూచించారు. అలాగే ముంబైలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఆయన ఆధార్, ఫోన్ నంబర్‌ను ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. సైబర్‌క్రైమ్ అధికారినంటూ మరో వ్యక్తి మాట్లాడారు. వారు చెప్పిన సూచనలను అనుసరించి బాధితుడు డబ్బును పోగొట్టుకున్నాడు. ఐవీఆర్ సిస్టమ్ మాదిరిగా స్కామర్లు నకిలీ వాటిని తయారు చేస్తున్నారు. వాటిలో బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు, కార్డు నంబర్లను నమోదు చేసేలా ప్రజలను మోసం చేస్తారు. ఈ కాల్స్ చట్టబద్ధంగా కనిపించే నంబర్ నుంచి వచ్చినట్లు ఉంటుంది. కొన్నిసార్లు ఆర్థిక సంస్థ, ప్రభుత్వ ఏజెన్సీ అధికారిక నంబర్‌తో కూడా సరిపోతుంది. ఈ ఆటోమేటెడ్ వాయిస్ నిజమైన

## ఆపిల్ ఐఫోన్ల ఎగుమతుల్లో భారీ రికార్డు.. ఎన్ని కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయంటే..?



ఆపిల్ ఐఫోన్ ను ఇష్టపడని వారు ప్రపంచంలో ఎవ్వరూ ఉండరంటే అతిశయోక్తి కాదు. దీని ధర ఎక్కువైనప్పటికీ అమ్మకాలు విపరీతంగా పెరుగుతుండమే దీనికి కారణమని చెప్పవచ్చు. పెరుగుతున్న సాంకేతిక ఆధారంగా ఆపిల్ కంపెనీ అనేక ఫీచర్లతో ఐఫోన్లను విడుదల చేస్తోంది. ఇదిలా ఉండగా, మన దేశం నుంచి ఆపిల్ ఐఫోన్ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో జరిగింది. ఒక్క జనవరిలోనే రూ.19 వేల కోట్ల విలువైన ఎగుమతులు జరిగాయి. ఐఫోన్ల ఎగుమతుల్లో మన దేశం ఒక గొప్ప మైలురాయిని చేరుకుంది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం (ఎఫ్ వై25)లోని మొదటి పది నెలల్లోనే వాటి విలువ ఒక ట్రిలియన్ దాటింది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఇలాంటి ఘనత సాధించడం ఆపిల్ కంపెనీకి ఇదే మొదటిసారి. మొత్తానికి లెక్కిస్తే మన దేశం నుంచి ఆపిల్ ఎగుమతులు 2024 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్య 31 శాతం ఎదుగుదలను నమోదు చేశాయి. వాటి విలువ సుమారు రూ.76 వేల కోట్లకు చేరుకుంది. ఒక్క జనవరిలోనే రూ.19 వేల కోట్ల విలువైన ఎగుమతులు జరగడం విశేషం. భారత దేశం నుంచి ఐఫోన్ల ఎగుమతులు పెరగడానికి వివిధ కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా మన దేశంలో ఐఫోన్లను అసెంబుల్ చేసే ఫాక్స్ కాన్, టాటా ఎలక్ట్రానిక్స్, పెగాట్రాన్ సంస్థలతో ఆపిల్ భాగస్వామ్యం కావడం ముఖ్య కారణం. 2024 డిసెంబర్ లో రూ.14 వేల కోట్ల ఉత్పత్తి జరగ్గా, తర్వాత నెల అయిన జనవరిలో రూ.19 వేల కోట్లకు ఆ విలువ పెరగడం విశేషమే. ఆపిల్ ఫోన్ల ఎగుమతుల్లో 2024 అక్టోబర్ నుంచి గణనీయమైన పెరుగుదల నమోదైంది. ప్రపంచ వ్యాప్తంగా ఐఫోన్ 16 విడుదల అయినప్పటికీ నుంచి ఆదరణ పెరిగింది. ఆ ఫోన్ ను మన దేశంలో కూడా తయారు చేశారు. అప్పటి నుంచి ఎగుమతులు నిలకడగా పెరుగుతూ రూ.10 వేల కోట్ల కు చేరాయి. దీంతో 2025 ఆర్థిక సంవత్సరంలోని మొదటి పది నెలల్లోనే రికార్డు స్థాయిలో ఒక ట్రిలియన్ విలువైన ఎగుమతులు జరిగాయి. ఉత్పత్తి %-% సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం తోనే మన దేశం నుంచి ఐఫోన్ల ఎగుమతులకు గణనీయమైన ప్రోత్సాహం లభించింది. ఆపిల్ కంపెనీ తన చైన్ ను చైనా నుంచి దూరంగా విస్తరణ చేసింది. ఫలితంగా మన దేశానికి ప్రాధాన్యం లభించింది. ఆ పథకం కారణంగానే ప్రపంచంలోని టెక్ దిగ్గజాలు చైనా నుంచి మన దేశానికి తరలివచ్చాయి. ఇక్కడి నుంచి ఎగుమతులు విపరీతంగా పెరగడానికి కారణమైంది. స్మార్ట్ ఫోన్ల ఎగుమతుల్లో మన దేశం 2015లో 167 ర్యాంకులో ఉండేది. ప్రస్తుతం ప్రపంచంలోనే రెండు అతి పెద్ద ఎగుమతిదారుగా మారింది.

## స్టాక్ మార్కెట్ ఢమాల్ 5 రోజుల్లో రూ.17.76 లక్షల కోట్లు హాంఫట్

ఫిబ్రవరి 4 నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. ఈ కాలంలో సెన్సెక్స్ 3.25 శాతం క్షీణతను చూసింది. మనం డేటాను పరిశీలిస్తే, ఫిబ్రవరి 4న సెన్సెక్స్ ముగిసిన తర్వాత, అది 78,583.81 పాయింట్ల వద్ద కనిపించింది. అప్పటి నుండి, ఇది 2,553.22 పాయింట్ల క్షీణతను చూసింది. దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలతో దేశీయ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ నష్టాలు చవిచూశాయి. దలాల్ స్ట్రీట్ స్టాక్ మార్కెట్ 5 రోజుల్లో తన మెరుపును పూర్తిగా కోల్పోయింది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ 3 శాతానికి పైగా క్షీణించాయి. మంగళవారం(ఫిబ్రవరి 11)న రెండు సూచీలు ఒకటిన్నర శాతం క్షీణతను చవి చూశాయి. మంగళవారం మార్కెట్ ముగిసేలోపు పెట్టుబడిదారులు రూ.10 లక్షల కోట్లు, ఫిబ్రవరి 4 నుండి రూ.17.76 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, స్టాక్ మార్కెట్లో ఈ క్షీణత జనవరిలో కంటే ఎక్కువగా కనిపించింది. ఫిబ్రవరి నెలలో సగం కూడా గడిచిపోలేదు. ఇప్పటికే 2,400 పాయింట్లకు పైగా క్షీణత కనిపించింది. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే స్టాక్ మార్కెట్లో ఈ క్షీణత ఎందుకు కనిపిస్తోంది? కాబట్టి దీనికి సమాధానం ట్రంప్ బెదిరింపులే అంటున్నారు ఆర్థిక నిపుణులు. ట్రంప్ మొత్తం ప్రపంచానికి సుంకాల భయాన్ని చూపించి భయపెడుతున్నారు. దీని ప్రభావం ప్రపంచ స్టాక్ మార్కెట్లపై స్పష్టంగా కనిపిస్తోంది. భారతదేశం కూడా దీనికి అతీతం కాదు. ట్రంప్ ఇటీవల స్టీల్, అల్యూమినియంపై 25 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. దీని కారణంగా స్టాక్ మార్కెట్ వేగంగా క్రిందికి కదులుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, స్టాక్ మార్కెట్ నరేంద్ర మోదీ, ట్రంప్ మధ్య సమావేశంపై కన్నేసి ఉంచుతుంది. దానిలో ఎలాంటి విషయాలు బయటకు వస్తాయి? ఆ తరువాత, స్టాక్ మార్కెట్ కదలికలో కొంత మార్పు సాధ్యమే అనిపిస్తుంది..!

### సెన్సెక్స్‌లో భారీ పతనం...

మంగళవారం స్టాక్ మార్కెట్లో భారీ క్షీణత కనిపిస్తోంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ కీలక సూచీ సెన్సెక్స్ ట్రేడింగ్ సెషన్‌లో 1,281.21 పాయింట్లు పడిపోయి, ఒక రోజు కనిష్ట స్థాయి 76,030.59 పాయింట్లకు చేరుకుంది. కాగా, ఒక రోజు ముందు సెన్సెక్స్ 77,311.80 పాయింట్ల వద్ద ముగిసింది. ప్రస్తుతం, అంటే మధ్యాహ్నం 2.15 గంటలకు, 1,116 పాయింట్ల క్షీణతతో 76,195.89 వద్ద ట్రేడవుతోంది. ప్రత్యేకత ఏమిటంటే ఫిబ్రవరి 4 నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. ఈ కాలంలో సెన్సెక్స్ 3.25 శాతం క్షీణతను చూసింది.




మనం డేటాను పరిశీలిస్తే, ఫిబ్రవరి 4న సెన్సెక్స్ ముగిసిన తర్వాత, అది 78,583.81 పాయింట్ల వద్ద కనిపించింది. అప్పటి నుండి, ఇది 2,553.22 పాయింట్ల క్షీణతను చూసింది.

### నిఫ్టీ కూడా క్రాష్..!

మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచిక నిఫ్టీ కూడా నష్టాల్లో కూరుకుపోతోంది. ట్రేడింగ్ సెషన్‌లో నిఫ్టీ 394.95 పాయింట్లు తగ్గి 22,986.65 పాయింట్లకు చేరుకుంది. కాగా, ఒక రోజు ముందు నిఫ్టీ 23,381.60 పాయింట్ల వద్ద ముగిసింది. మధ్యాహ్నం 2:15 గంటలకు నిఫ్టీ 362 పాయింట్ల లాభంతో 23,019.80 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాబోయే రోజుల్లో నిఫ్టీ మరింత క్షీణించవచ్చు. నిఫ్టీలో ఈ క్షీణత 5 రోజులుగా కొనసాగుతోంది. ఫిబ్రవరి 4 నుండి, నిఫ్టీ నిరంతరం నేల చూపులు చూస్తోంది. ఈ కాలంలో నిఫ్టీ 3.17 శాతం పడిపోయింది. నిఫ్టీ డేటాను పరిశీలిస్తే, ఫిబ్రవరి 4న అది 23,739.25 పాయింట్ల వద్ద ముగిసింది. దీని అర్థం నిఫ్టీ 752.6 పాయింట్లు క్షీణించింది. ఇది మరింత కొనసాగే అవకాశం ఉంది.

### పెట్టుబడిదారులకు భారీ నష్టం..!

స్టాక్ మార్కెట్ పతనం కారణంగా, స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు భారీ నష్టాలను చవిచూశారు. పెట్టుబడిదారుల నష్టం %దీూజు% మార్కెట్ క్యాప్ పెరుగుదల లేదా తగ్గుదలపై ఆధారపడి ఉంటుంది. ఒక రోజు ముందు, %దీూజు% మార్కెట్ క్యాప్ రూ. 4,17,82,573.79 కోట్లుగా ఉంది. ట్రేడింగ్ సెషన్‌లో ఇది రూ.407 లక్షల కోట్ల దిగువకు పడిపోయింది. అంటే ప్రస్తుత ట్రేడింగ్ సెషన్‌లో పెట్టుబడిదారులు రూ.10 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. ఫిబ్రవరి 4 తర్వాత కాలం గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు 5 ట్రేడింగ్ సెషన్లలో ఇంకా పెద్ద నష్టాలను చవిచూశారు. బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,25,50,826.11 కోట్లుగా ఉంది. ఇందులో ఇప్పటివరకు రూ.17.76 లక్షల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది.

## సింగిల్ చార్జింగ్ పై 501 కిలోమీటర్ల ప్రయాణం.. ఈ ఓలా ఎలక్ట్రిక్ బైక్ రేంజే వేరు



ఎలక్ట్రిక్ స్కూటర్ల మార్కెట్ లో ఓలా కంపెనీ ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. అనేక రకాల మోడళ్లను విడుదల చూస్తూ కస్టమర్లకు బాగా దగ్గరైంది. లేటెస్ట్ టెక్నాలజీతో, ఆకట్టుకునే లుక్ తో, అందుబాటులో ధరలో వాహనాలు అందించడం ఈ కంపెనీ ప్రత్యేకత. సాధారణంగా ఎలక్ట్రిక్ విభాగంలో స్కూటర్లు అధికంగా విడుదలవుతున్నాయి. అయితే బైక్ లు కావాలనే కోరుకునే వారికి కొంచె నిరాశే ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో అలాంటి వారి కోసం రోడ్ స్టర్ పేరుతో ఎలక్ట్రిక్ బైక్ లను ఓలా విడుదల చేసింది. వాటి ప్రత్యేకతలు, ధర వివరాలను తెలుసుకుందాం. ఓలా కంపెనీ నుంచి రోడ్ స్టర్ ఎక్స్, రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్ అనే పేర్లతో ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లు విడుదలయ్యాయి. ఈ రెండు వాహనాలు మంచి లుక్ తో ఆకట్టుకుంటున్నాయి. ఇవి వేర్వేరు బ్యాటరీ ప్యాక్ లలో లభ్యమవుతున్నాయి. వీటి ప్రారంభ ధరను రూ.89,999గా నిర్ణయించారు. ఇప్పటికే బుక్కింగ్ లు మొదలు కాగా, వచ్చే నెల నుంచి డెలివరీలు ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా ప్రతి వాహనంపై రూ.15 వేల తగ్గింపును ఓలా ప్రకటించింది. ఈ కథనంలో తెలిపిన ధరకంటే రూ.15 వేలకు తక్కువగా కొనుగోలు చేయవచ్చు.

### రోడ్ స్టర్ ఎక్స్

ఓలా రోడ్ స్టర్ ఎక్స్ మోడల్ మూడు రకాల బ్యాటరీ ప్యాక్ లలో లభిస్తోంది. వీటిలో 2.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వచ్చే బేస్ వేరియంట్ ధరను రూ.89,999గా నిర్ణయించారు. పూర్తి సింగిల్ చార్జింగ్ తో దాదాపు 144 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. గంటకు 105 కిలోమీటర్ల గరిష్ట వేగంతో పరుగులు తీస్తుంది. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన వేరియంట్ రూ.99,999కు అందుబాటులో ఉంది. దీని టాప్ స్పీడ్ గంటకు 125 కిలోమీటర్లు. సింగిల్ చార్జింగ్ తో గరిష్టంగా 201 కిలోమీటర్ల రేంజ్ ఇస్తుంది. 4.5 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ధర రూ.1,19,999 పలుకుతోంది. సింగిల్ చార్జింగ్ తో 259 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. గంటకు 125 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ మూడు వేరియంట్లు ఓలా మూవ్ ఓఎస్5తో పనిచేస్తాయి. వీటిలో 4.3 అంగుళాల ఎల్సీడీ స్క్రీన్ అమర్చారు. స్పోర్ట్స్, నార్మల్, ఎకో అనే మూడు మోడళ్లు ఉన్నాయి. ఏబీఎస్, డిస్క్ బ్రేకులు వంటి సదుపాయాలు ఉన్నాయి.

### రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్

ఓలా రోడ్ స్టర్ ఎక్స్ ప్లస్ మోడల్ బైక్ రెండు రకాల బ్యాటరీ వేరియంట్లలో తీసుకువచ్చారు. 4.5 కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ధర రూ.1,19,999గా ఉంది. సింగిల్ చార్జింగ్ పై 259 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. 9.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వచ్చే వేరియంట్ ధరను రూ.1,69,999గా నిర్ణయించారు. సింగిల్ చార్జింగ్ పై 501 కిలోమీటర్లు రేంజ్ వస్తుంది. గంటలకు 125 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేయవచ్చు. సిరామిక్ వైట్, ఫైన్ గ్రీన్, ఇండస్ట్రియల్ సిల్వర్, స్టెల్లర్ బ్లూ, అంతా సైట్ తదితర రంగుల్లో లభిస్తాయి.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com